



# ప్రభాత సూర్య
PRABHATA SURYA
తెలుగు దిన పత్రిక
www.suryaa.news

హైదరాబాద్
12-4-2026
వెల: రూ.5/-
పేజీలు: 8
సంపుటి: 09
సంచిక: 214

PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD


## న్యాయవాదికి బెదరింపులు

### గాయని మంగ్లీ తదితరులపై కేసు

**హైదరాబాద్, ప్రభాత సూర్య :** తెలుగు రాష్ట్రాల్లో ఫోక్ సాంగ్స్‌తో విశేష గుర్తింపు తెచ్చుకున్న ప్రముఖ గాయని మంగ్లీ ఇప్పుడు వివాదంలో చిక్కుకున్నారు. పెట్టుబడుల పేరుతో డబ్బులు సేకరించి మోసం చేయడం, అలాగే న్యాయవాదిని బెదిరించడం వంటి ఆరోపణలపై ఆమెపై కేసు నమోదవడం సంచలనంగా మారింది. పంజాగుట్ట పోలీస్ స్టేషన్‌లో నమోదైన ఈ కేసు ప్రకారం, మంగ్లీ,


2లో



## చర్చలు విఫలమైతే ఇరాన్‌పై మరిన్ని దాడులు

### మరోమారు హెచ్చరించిన ట్రంప్

**న్యూయార్క్, ప్రభాత సూర్య** :ఇరాన్, అమెరికా దేశాల మధ్య రెండు వారాల కాల్పుల విరమణ ఒప్పందం కొనసాగుతున్న వేళ శనివారం పాకిస్థాన్‌లో



2,8లో

## 20న మోతెలో భారీ బహిరంగ సభ

### సభాస్థలిని పరిశీలించిన బిఆర్ఎస్ నేతలు

**హైదరాబాద్, ప్రభాత సూర్య :** జగిత్యాల జిల్లా మోతెలో ఈ నెల 20వ తేదీన బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ భారీ బహిరంగ సభ జరగనుంది. ఈ సందర్భంగా సభాస్థలిని పార్టీ



# దక్షిణాది రాష్ట్రాలను బలహీన పరచే కుట్ర

### నియోజకవర్గాల పునర్విభజనలో అంతరం

- 2011 జనాభా లెక్కల ఆధారంగా పునర్విభజన సరికాదు
- 42 శాతం రిజర్వేషన్ బిల్లు కేంద్ర వద్ద పెండింగ్
- బీసీ సబ్ ప్లాన్ అంశంపై ఆలోచన చేస్తాం
- రవీంద్రభారతిలో పూలే ద్విశతాబ్ది జయంతి వేడుకల్లో డిప్యూటీ భట్టి

**హైదరాబాద్, ప్రభాత సూర్య :** కుల గణన చేస్తామని ప్రకటించిన కేంద్రం ఆ లెక్కలు పరిగణలోకి తీసుకోకుండా 2011 జనాభా లెక్కల ఆధారంగా నియోజకవర్గాల పునర్విభజన చేపడితే దక్షిణాది రాష్ట్రాల ఉనికే ప్రశ్నార్థకంగా మారుతుందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. శనివారం ఆయన రవీంద్ర భారతి తో ఏర్పాటు చేసిన మహాత్మా పూలే ద్విశతాబ్ది జయంతి వేడుకల సందర్భంగా ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మాట్లాడుతూ 2011 జనాభా లెక్కల ప్రకారం మాత్రమే పరిగణలో తీసుకొని నియోజకవర్గాల పునర్విభజన చేపడితే దక్షిణాది అవసరం లేకుండానే కేంద్రంలో ప్రభుత్వాలు ఏర్పడతాయని తెలిపారు. కుల గణన చేయకుండా నియోజకవర్గాల విభజన చేపడితే ఫలితం మరోరకంగా ఉంటుందని డిప్యూటీ సీఎం అన్నారు.

2లో



## ఎప్పుడు ఎన్నికలొచ్చినా..

# అవి కెసిఆర్ ఎన్నికలే

- కెసిఆర్ అధికారంలోకి వచ్చేలా ఫలితాలు
- అనేక హామీలతో డబ్బా కొటట్ఇన రేవంత్
- నిరుద్యోగులను మోసం చేసిన ప్రభుత్వం
- ఇబ్రహింపట్నం కార్యకార్యర్తల భేటీలో కెటిఆర్



**హైదరాబాద్, ప్రభాత సూర్య:** ఈ అరాచక పాలనను అంతమొందించాలంటే కొత్తతరం నాయకత్వం రావాల్సిన అవసరం ఉందని,. రాబోయే రోజుల్లో ఎన్నికలు ఎప్పుడొచ్చినా అవి కేసీఆర్ ఎన్నికలుగానే ఉంటాయి.. అసెంబ్లీ ఎన్నికలు కాదు. కేసీఆర్ ఎన్నికలే ఈ రాష్ట్రంలో జరుగుతాయని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పష్టం చేశారు. ఇబ్రహీంపట్నం నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తల సమావేశంలో కేటీఆర్ మాట్లాడుతూ..

2లో

## పంటకొనుగోళ్లలో తీవ్ర నిర్లక్ష్యం

### సిద్దిపేట యార్డులో రైతుల ఆందోళన

### సందర్శించిన ఎమ్మెల్యే హరీష్ రావు

**సిద్దిపేట ప్రభాత సూర్య :** పంట కొనుగోలు చేయకుండా రేవంత్‌రెడ్డి ప్రభుత్వం



# క్లీన్ పాలిటిక్స్.. పాజిటివ్ ఓటింగ్

- ప్రజల సంక్షేమం లక్ష్యంగా ముందుకు సాగాలి
- ప్రభుత్వ కార్యక్రమాలు ప్రజలకు చేరవేయాలి
- కార్యకర్తల కోసం ఎథికల్ ఎకనమిక్ ఎంపవర్మెంట్'
- శిక్షణ తరగతుల్లో టిడిపి అధినేత చంద్రబాబు

**అమరావతి, ప్రభాత సూర్య :** పాజిటివ్ ఓటు పెరగాలని, క్లీన్ పాలిటిక్స్ మన లక్ష్యమని సిఎం చంద్రబాబు నాయుడు అన్నారు. టీడీపీ కార్యాలయంలో జరుగుతున్న శిక్షణా తరగతులకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు క్రమం తప్పకుండా హాజరవుతున్నారు. పార్టీ సీనియర్ నేతలతో నేతలు, కార్యకర్తలకు టీడీపీ అధినాయకత్వం

8లో

# బెంగాల్లో తృణమూల్‌కు ఓటమి భయం

- అందుకు బిజెపిపై దాడులకు తెగిస్తున్నారు
- బెంగాల్ ప్రచార సభలో ప్రధాని మోడీ

**కోల్‌కతా, ప్రభాత సూర్య :** పశ్చిమ బెంగాల్‌లో భారతీయ జనతా పార్టీకి పెరుగుతున్న ప్రజా మద్దతును చూసి తృణమూల్ కాంగ్రెస్ (టీఎంసీ) భయాందోళనలో ఉందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. శనివారం రాష్ట్రంలో జరిగిన ఒక బహిరంగ సభలో పాల్గొన్న మోదీ, ప్రస్తుత అధికార పార్టీ తీరుపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. రాష్ట్రంలో బీజేపీకి లభిస్తున్న ఆదరణను చూసి మమతా బెనర్జీ నేతృత్వంలోని ప్రభుత్వం యాందోళనలకు గురవుతోందని ప్రధాని పేర్కొన్నారు. ఓటమి భయంతోనే టీఎంసీ నేతలు అరాచకాలకు పాల్పడుతున్నారని ఆయన విమర్శించారు.



# పూలే ఆశయాలకు కాంగ్రెస్ తూట్లు

- విద్యారంగం పూర్తిగా అస్తవ్యస్తం
- అక్షరాస్యతలో వెనకబడుతున్న తెలంగాణ
- కేంద్రమంత్రి బండి సంజయ్ ప్రకటన

**హైదరాబాద్, ప్రభాత సూర్య :** ప్రముఖ సామాజిక తత్వవేత్త, ఉద్యమకారుడు మహాత్మా జ్యోతిరావు పూలే ద్విశతాబ్ది జయంతి సందర్భంగా కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ఘనంగా



2లో

## 200కు పైగా సీట్లలో

# గెలిస్తున్నాం

### ద్రవిడియన్ మోడల్ 2.0 ప్రభుత్వ ఏర్పాటు

### ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ ధీమా

**చెన్నై, ప్రభాత సూర్య :):** తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో డీఎంకే సారథ్యంలోని సెక్యులర్ ప్రొగ్రసివ్ అలయెన్స్ 200కు పైగా సీట్లు గెలుచుకుంటుందని ఆ పార్టీ అధ్యక్షుడు, ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ తెలిపారు.



# ఎప్పుడు ఎన్నికలొచ్చినా..అవి కెసిఆర్ ఎన్నికలే

కేసీఆర్ తిరిగి అధికారంలోకి వచ్చే ఎన్నికలే జరుగుతయని నాకు విశ్వాసం ఉందన్నారు. ఇది నా ఆలోచన కాదు.. రాష్ట్రంలో ఎవరినైనా అన్నా ఎట్లున్నది పరిస్థితి అని అడగండి. రైతన్నల బాధలు వర్ణనాతీతంగా ఉన్నాయి. నేను జగిత్యాలకు పోతే అక్కడ ఓ రైతు సోదరుడు కలిసిండు. అన్న ఎట్లున్నది పరిస్థితి అని అడిగిన. ఆ ఏముంది సార్ మూడు సార్లు రైతు బంధు ఎగ్గొట్టిండు. రూ.27 వేల కోట్లు మిగిలినయి. అందులో నుంచి 20 వేల కోట్లు ఇచ్చి రుణమాఫీ చేసినా అని డబ్బా కొట్టుకుం టున్నడు. మా పైసలు మాకే ఇచ్చి మిదికెల్లి బాకీ ఉన్నడు.. కానీ బయటకు మాత్రం రైతు బంధు ఎగ్గొట్టిన అని చెప్పడు. రుణమాఫీ చేసినా అని చెప్పి.. అది కూడా ఊరిలో చారానా మందికి చేసిండు. బారానా మందికి కాలేదు. అగో గట్లుంది పాలనా అని ఒకే ఒక్కమాటలో రైతన్న చెబుతున్నడని అంటూ ఎద్దేవా చేశారు. ఏ యువకుడినైనా అడగండి రెండు లక్షల ఉద్యోగాలని ఊరించి పెద్ద పెద్ద మాటలు చెప్పి చివరకు మోసం చేసి గద్దెనెక్కి. ఇంతవరకు రెండున్నర సంవత్సరాల్లో 11 వేల ఉద్యోగాలు కూడా ఇవ్వలేదు. మహిళలకు స్కూటీలు, తులం బంగారం అన్నడు.. నెలకు రూ.2500 ఇస్తా అన్నడు.. అత్తకు రూ.4 వేలు, కోడలుకు రెండున్నర వేలు నోటికి ఎంతొస్తే అంత మాటలిచ్చి మహిళలను మోసం చేసిండు. కేసీఆర్ రాకముందు 200 పెన్షన్ వచ్చేది. కేసీఆర్ దాన్ని రూ.2



వేలు చేసిండు. నవంబర్‌లో అయితే రూ.2వేలు, డిసెంబర్‌లో అయితే 4 వేలు అని చెప్పిండు. ముసలోళ్లను కూడా మోసం చేసిండు. రెండు నెలలు ఇప్పటికీ పెన్షన్ ఎగ్గొట్టిండు. 28 నెలల్లో సాధించింది ఏమైనా ఉందంటే ఒకే ఒక్కటి ఢిల్లీకి పోవుడు. వచ్చుడు.. ఎక్కే విమానం.. పోయే విమానం తప్ప ఈ రాష్ట్రంలో చేసింది మాత్రం ఏమీ లేదన్నాడు. మీ ఎమ్మెల్యే గురించైతే నేను చెప్పే అవసరమే లేదు. ఆయన ఎట్లాంటోడో ఏమేం వసూళ్లు చేస్తడో నాకంటే బాగా మీకే తెలుసు. ఆఖరికి అరటి పండ్ల బండ్లను కూడా విడిచిపెట్టడట అని కేటీఆర్ ఎద్దేవా చేశారు. గట్లాంటోడి గురించి నేను మాట్లాడ కని.. ఒకటి మాత్రం పక్కా. మంచి రెడ్డి లాంటి మంచి నాయకుడిని కోల్పోవడం వల్ల ఆయనకేం నష్టం కాలేదు. ఆయన బాగానే ఉన్నడు.. కానీ నష్టపోయింది ఇబ్రహీం పట్నం ప్రజలు అని గుర్తు చేస్తున్నా. మంచి నాయకుడు కేసీఆర్‌ను కోల్పోయినం. ఇబ్రహీంపట్నంలో మంచి రెడ్డి కిషన్ రెడ్డి లాంటి మంచి నాయకుడిని పోగొట్టుకున్నం. అందుకే ఈ ప్రభుత్వం చేస్తున్న అరాచకలు నా కంటే బాగా మీకే తెలుసనన్నారు కేటీఆర్. కేసీఆర్ నాయకత్వంలో 14 వేల ఎకరాలు సేకరించి గ్రీన్ ఫార్మా సిటీ పెట్టాలని పట్టుబట్టామని అన్నారు. స్టేట్ ఆఫ్ ది ఆర్ట్.. అంటే ప్రపంచంలోనే అత్యున్నతమైన ప్రమాణాలతో స్థానికంగా కాలుష్యమనేది లేకుండా అక్కడే బాగా చేయాలనే ఉద్దేశంతో దాదాపు 7 సంవత్సరాలు కిషన్ రెడ్డి, సబితక్క, నేను కష్టపడి చాలా మందిని ఒప్పించి మెప్పించి కొంత ఇబ్బంది పెట్టి కూడా రైతులకు మొక్కాలే.. తడ్లాండి 14 వేల ఎకరాలు సేకరించినమని చెప్పుకొచ్చారు. అయితే ఇప్పుడేం జరుగుతున్నదో చూస్తున్నామని అన్నారు.

# దక్షిణాది రాష్ట్రాలను బలహీన పరచే కుట్ర

**(మొదటి పేజీ తరువాయి)**

దక్షిణాది రాష్ట్రాలు పెద్ద ఎత్తున సామాజిక మార్పునకు నాంది పలుకుతున్నాయని, కేంద్రంపై ఒత్తిడి తెస్తున్నాయని ద్రవిడ రాష్ట్రాలను బలహీన పరిచేందుకు కేంద్రం నుంచి వచ్చే పన్నుల వాటాలో భారీగా తగ్గింపులు చేశారని డిప్యూటీ సీఎం వివరించారు. తెలంగాణ నుంచి పన్నుల రూపేనా ఒక రూపాయి కేంద్రానికి వెళితే తిరిగి రాష్ట్రానికి 37 పైసలు మాత్రమే వస్తుందని, తమిళనాడు నుంచి రూపాయి వెళితే తిరిగి ఆ రాష్ట్రానికి 29 పైసలు, కేరళ నుంచి రూపాయి వెళితే తిరిగి ఆ రాష్ట్రానికి 61 పైసలు మాత్రమే వస్తున్నాయని తెలిపారు. అదే ఉత్తరాది బీహార్ నుంచి కేంద్రానికి రూపాయి వెళితే తిరిగి కేంద్రం నుంచి ఆ రాష్ట్రానికి 6.53 రూపాయలు వెళుతున్నాయని, ఉత్తరప్రదేశ్ నుంచి కేంద్ర ప్రభుత్వానికి రూపాయి వెళితే తిరిగి ఆ రాష్ట్రానికి పన్నుల వాటాల రూపంలో 2.17 రూపాయలు వెళుతున్నాయని డిప్యూటీ సీఎం వివరించారు. దక్షిణాది రాష్ట్రాల పట్ల జరుగుతున్న వివక్ష, కేంద్రం ఉద్యమాలను కట్టడి చేస్తున్న తీరు, నియోజకవర్గాల పునర్విభజన అంశంపై కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశంలో ఇటీవల పెద్ద ఎత్తున చర్చ జరిగిందని డిప్యూటీ సీఎం తెలిపారు. ÷ుయోజకవర్గాల పునర్విభజనలో కుల గణన ను పరిగణలోకి తీసుకోకపోతే యావత్ భారత దేశంలోని బలహీన వర్గాలకు నష్టం జరుగుతుందని, మనకోసం మనం పోరాడాల్సిన అవసరం ఏర్పడిందని డిప్యూటీ సీఎం తెలిపారు. ప్రజల అవసరాలను గుర్తించి ప్రజా ప్రభుత్వం బడ్జెట్లో పెద్ద ఎత్తున ప్రజలే కేంద్రంగా నిధులు కేటాయించింది ఇదే జరిగితే తమకు పెద్ద ఎత్తున నష్టం జరుగుతుందని భావించి రాష్ట్రంలో ఫ్యూడల్ శక్తుల పునరేకికరణ ప్రయత్నం జరుగుతుందని డిప్యూటీ సీఎం హెచ్చరించారు. బహుజనులు ఏకం కావాలి ప్రజా ప్రభుత్వాన్ని నిలబెట్టుకోవాలని పిలుపునిచ్చారు. ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ చట్టాన్ని కాంగ్రెస్ అమల్లోకి తీసుకువచ్చింది బీసీ సబ్ ప్లాన్ డిమాండ్ తాజాగా తెరపైకి వచ్చింది ఈ అంశాన్ని కాంగ్రెస్ పార్టీ, ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి ఆలోచన చేస్తామని డిప్యూటీ సీఎం తెలిపారు. అంతరాలు లేని సమాజం కోసం జనాభా ఆధారంగా నిధులు కేటాయించాలి, జనాభా దామాషా ప్రకారం నిధులు ఖర్చు చేసినప్పుడే సకల సమస్యలకు పరిష్కారం లభిస్తుందని తెలిపారు. సామాజిక న్యాయం కోసం తమ ప్రభుత్వం కట్టుబడి ఉంది ఎన్ని అవాంతరాలు వచ్చినా నిటారుగా నిలబడుతుందని డిప్యూటీ సీఎం స్పష్టం చేశారు. భారతదేశంలో కులం అనేది వాస్తవం అధికారంలోకి రాగానే కుల సర్వే చేపడతామని మా నాయకుడు రాహుల్ గాంధీ ఎన్నికల ముందు ప్రకటించారు ప్రజా ప్రభుత్వం అధికారంలోకి రాగానే కుల సర్వే చేసి రాష్ట్రంలో 56? మంది బీసీలు ఉన్నారని తమ ప్రభుత్వం లెక్క కట్టి చెప్పిందని తెలిపారు. వంద సంవత్సరాల క్రితం బ్రిటిష్ వారు కుల సర్వే చేశారు ఆ తర్వాత దేశంలో కుల సర్వే చేసిన ఏకైక రాష్ట్రం తెలంగాణ అని అన్నారు. కుల సర్వే ఆధారంగా స్థానిక సంస్థల్లో, విద్యా ఉద్యోగాల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించేందుకు అసెంబ్లీలో ఏకగ్రీవంగా తీర్మానం చేసి బిల్లును గవర్నర్ కు పంపాం, ఆయన కేంద్ర ప్రభుత్వానికి పంపగా అక్కడ బిల్లు పెండింగ్ లో ఉందని తెలిపారు. మహాత్మ పూలే ఆలోచనలను ఏ చిన్న అవకాశం దక్కిన, ప్రతి సందర్భంలో పూర్తిస్థాయిలో రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తుందని తెలిపారు. కుల వివక్ష, ఎన్ని ఇబ్బందులు ఎదురైనా కుంగిపోకుండా తట్టుకొని నిలబడాలి అని ఆచరించి భవిష్యత్తు తరాలకు ఆదర్శంగా నిలబడ్డారు అందుకే మహాత్మా పూలే మహానుభావుడు అయ్యారు అని తెలిపారు. ప్రజా ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనారిటీ ఓసి అన్ని వర్గాల పిల్లలు 12వ తరగతి వరకు ఒకే చోట చదువుకునేలా అంతర్జాతీయ ప్రమాణాలతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మిస్తున్నామని తెలిపారు. అధికారంలోకి రాగానే 40 శాతం డైట్ 200శాతం కాస్మోటిక్ చార్జీలు పెంచామని, మన బిడ్డలు ఎవరు అర్ధాకలితో ఉండకూడదనే మంచి ఉద్దేశంతో ప్రతిరోజు నాణ్యమైన డైట్ ను అందించడమే కాదు వాటిని పర్యవేక్షించేందుకు చీఫ్ సెక్రటరీ నుంచి మండల స్థాయి అధికారి వరకు సీఎం నుంచి సర్పంచి వరకు గురుకులాలు సంక్షేమ వసతి గృహాలు సందర్శించాలి అవసరమైతే అక్కడే నిద్రించాలని నిబంధన పెట్టి ఎప్పటికప్పుడు నివేదికలు తీసుకుంటున్నట్టు డిప్యూటీ సీఎం వివరించారు.

## బెంగాల్లో తృణమూల్‌కు ఓటమి భయం

బీజేపీ అధికారంలోకి వస్తే మహిళలకు భద్రత కల్పిస్తామని, రాజకీయ హింసలో పాల్గొన్న వారిపై చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. పూర్బ బర్ధమాన్‌లో జరిగిన ఎన్నికల ర్యాలీలో ప్రధాని మాట్లాడుతూ.. 'పశ్చిమ బెంగాల్ నుంచి చొరబాటుదారులందరినీ తరిమేస్తాం. అలాంటి వారికి మద్దతునిచ్చి, వారు ఇక్కడ స్థిరపడటానికి సహాయపడిన వారిపై కూడా చర్యలు తీసుకుంటాం. అమాయక ప్రజలపై, రాజకీయ ప్రత్యర్థులపై దాడులకు పాల్పడిన వారిని చట్టం ముందు నిలబెడతాం. అవినీతి, శాంతిభద్రతలపై శ్వేతపత్రాన్ని విడుదల చేస్తాం. ప్రతి టీఎంసీ గూండా, సిండికేట్, అవినీతిపరుడైన ఎమ్మెల్యే లేదా మంత్రిపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటాం. రాజకీయ హింసపై విచారణ జరిపేందుకు, విశ్రాంత సుప్రీంకోర్టు న్యాయమూర్తి నేతృత్వంలో ఒక విచారణ కమిషన్‌ను ఏర్పాటు చేస్తాం. ఇప్పుడు అమలు అవుతున్న పథకాలను బీజేపీ అడ్డుకోదు. మేం అధికారంలోకి వస్తే తొలి కేబినెట్ సమావేశంలోనే పశ్చిమ బెంగాల్‌లో ఆయుష్మాన్ భారత్ ఆరోగ్య పథకాన్ని అమలు చేస్తాం' అని అన్నారు. కాగా, పశ్చిమ బెంగాల్‌లో ఏప్రిల్ 23, 29 తేదీలలో రెండు దశల్లో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. మే 4న ఓట్ల లెక్కింపు జరుగుతుంది.

# న్యాయవాదికి బెదరింపులు

ఆమె సోదరుడు శివ మరియు మరికొంత మంది కలిసి సుమారు 100 మంది నుంచి భారీ మొత్తంలో నిధులు సేకరించినట్లు ఆరోపణలు ఉన్నాయి. వ్యాపారంలో పెట్టుబడులు పెడితే అధిక లాభాలు ఇస్తామని నమ్మించి ఈ డబ్బులు తీసుకున్నట్లు బాధితులు తెలిపారు. అయితే, కాలం గడుస్తున్నా ఎటువంటి లాభాలు ఇవ్వకపోవడం మాత్రమే కాకుండా, పెట్టుబడిగా ఇచ్చిన అసలు డబ్బును కూడా తిరిగి ఇవ్వలేదని బాధితులు ఆరోపిస్తున్నారు. దీంతో వారు ఆందోళన చెందుతూ న్యాయం కోసం న్యాయవాది సుబ్బారావును ఆశ్రయించారు. ఈ వ్యవహారంలో న్యాయవాది జోక్యం చేసుకోవడంతో వివాదం మరింత ముదిరింది. బాధితుల తరపున డబ్బులు తిరిగి ఇవ్వాలని నిలదీయగా, మంగ్లీ మరియు ఆమె బృందం నుంచి బెదిరింపులు వచ్చాయని సుబ్బారావు తన ఫిర్యాదులో పేర్కొన్నారు. ఇంకా, ఈ కేసులో దర్శకుడు వేణు ఊడుగుల పేరు కూడా వెలుగులోకి రావడం గమనార్హం. మంగ్లీ, శివ, వేణు ఊడుగుల కలిసి ఫోన్ ద్వారా తీవ్రంగా బెదిరించారని, తనను యాక్సిడెంట్ చేయించి చంపేస్తామని హెచ్చరించారని న్యాయవాది ఆరోపించారు. ఈ నేపథ్యంలో తనకు ప్రాణహాని ఉందని పేర్కొంటూ పోలీసుల వద్ద రక్షణ కోరారు. ఫిర్యాదును స్వీకరించిన పోలీసులు ప్రాథమిక విచారణ చేపట్టి, మంగ్లీ, శివ, వేణు ఊడుగుల మరియు ఇతరులపై వివిధ సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. ఈ కేసును పోలీసులు సీరియస్‌గా తీసుకుని దర్యాప్తు ప్రారంభించారు.వరుస హిట్ పాటలతో కెరీర్‌లో దూసుకుపోతున్న మంగ్లీపై ఈ తరహా ఆరోపణలు రావడం సినీ, సంగీత రంగాల్లో చర్చనీయాంశంగా మారింది. ఈ కేసులో నిజానిజాలు ఏవో దర్యాప్తులో తేలాల్సి ఉంది. కాగా, తన పాటలతో మంచి ఫేమ్ అందిపుచ్చుకున్న మంగ్లీ వివాదాలతో ఇమేజ్ బ్యాడ్ చేసుకుంటుంది.

# చర్చలు విఫలమైతే ఇరాన్‌పై మరిన్ని దాడులు

రెండు దేశాల మధ్య చర్చలకు దిగారు. అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్, అమెరికా ప్రత్యేక ప్రతినిధులు స్టీవ్ విట్కాఫ్, జేరెడ్ కుష్నర్‌లు ఇప్పటికే పాకిస్థాన్ చేరుకున్నారు. ఇరాన్ ప్రతినిధులు కూడా ఇస్లామాబాద్ వచ్చేశారు. ఈ చర్చలు ఎలాంటి ఫలితాలను ఇస్తాయన్న దానిపై యావత్ ప్రపంచం ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తోంది. ఇరాన్‌తో అమెరికా చర్చలు జరపనున్న వేళ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోమారు ఇరాన్‌కు సీరియస్ వార్నింగ్ ఇచ్చారు. అంతర్జాతీయ జలమార్గాలను బ్లాక్ చేయడం తప్ప.. ఇరాన్ దగ్గర మరో అస్త్రం లేదని అన్నారు. హోర్ముజ్ జలసంధిని తెరవాలన్నది తమ డిమాండ్ అని తేల్చి చెప్పారు. చర్చలు విఫలమైతే ఇరాన్‌పై మరిన్ని దాడులు చేస్తామని అన్నారు. అత్యుత్తమ ఆయుధాలతో సైన్యం ఇరాన్‌పై దాడి చేయడానికి సిద్ధంగా ఉందని తెలిపారు. ఇరాన్ బలగాలు సైనికంగా ఓడిపోయాయని అన్నారు. ఇరాన్ దగ్గర అణ్వాయుధాలు ఉండకూడదని స్పష్టం చేశారు. ర్చల ఫలితంతో సంబంధం లేకుండా.. హోర్ముజ్ జలసంధి దానంతట అదే తెరుచుకుంటుందని, త్వరలోనే హోర్ముజ్ జలసంధి తెరుచుకునేలా చేస్తామని అన్నారు. కాగా, ఇరాన్‌తో చర్చల నేపథ్యంలో ట్రంప్ తన సొంత సోషల్ మీడియాప్లాట్ ఫామ్ ది ట్రూత్‌లో ఇరాన్‌పై ఆగ్రహం వ్యక్తం చేస్తూ వరుస పోస్టులు పెడుతున్నారు. శుక్రవారం పెట్టిన ఓ పోస్టులో.. 'ఇరాన్ యుద్ధం చేసే దానికంటే.. ఫేక్ న్యూస్ మీడియాను, పబ్లిక్ రిలేషన్స్‌ను హ్యాండిల్ చేయటంలో అద్భుతమైన ప్రతిభ కనబరుస్తోంది' అంటూ వ్యంగ్యాస్త్రాలు సంధించారు.

# పూలే ఆశయాలకు కాంగ్రెస్ తూట్లు

నివాళులర్పించారు. అణచివేతపై తిరుగుబాటుకు కేరాఫ్ అడ్రస్.. బడుగు, బలహీన వర్గాలకు కొండంత ధైర్యం... మహాత్మా జ్యోతి రావు పూలే అని వ్యాఖ్యానించారు. ఈ మేరకు బండి సంజయ్ ఓ ప్రకటన విడుదల చేశారు. ఏ సమాజమైతే చదువు పరంగా, ఆర్థికంగా ఎదుగుతుందో అప్పుడే ఆ సమాజం అభివృద్ధి చెందుతుందని ఆశించిడమే కాకుండా అందుకోసం చివరిదాకా కృషి చేసిన మహనీయుడు పూలే అని కొనియాడారు. ఛత్రపతి శివాజీ మహారాజ్‌ను అభిమానించే జ్యోతిరావు పూలే కుల వివక్షపై అలుపెరగని పోరాటం చేశారని కీర్తించారు. ఆ రోజుల్లోనే వితంతు పునర్వివాహాలు జరపడంతోపాటు బాల్యవివాహాలకు వ్యతిరేకంగా ప్రజల్లో చైతన్యం తీసుకొచ్చారని ప్రశంసించారు. మహిళల చదువు కోసం నిరంతరం పాటుపడ్డారని తెలిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం జ్యోతిరావు పూలే ఆశయాలకు, స్ఫూర్తికి భిన్నంగా పాలన కొనసాగిస్తోందని బండి సంజయ్ అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్న విద్యాశాఖ పనితీరు దారుణంగా ఉందని తెలిపారు. అక్షరాస్యతలో జాతీయ సగటు కంటే తెలంగాణ పూర్తిగా వెనుకబడి ఉండటం ఆందోళన కలిగిస్తోందని చెప్పారు. ఏళ్ల తరబడి ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు చెల్లించకపోవడంతో లక్షలాది మంది పేద, మధ్యతరగతి ప్రజలు ఉన్నత చదువులకు దూరమవుతున్నారని చెప్పుకొచ్చారు. ఆరోగ్య శ్రీ బకాయిలు ఏళ్ల తరబడి చెల్లించకపోవడంతో కార్పొరేట్, ప్రైవేట్ ఆస్పత్రులు ఆరోగ్య శ్రీ కార్డుపై చికిత్స చేయించుకోలేని దుస్థితి ఏర్పడిందని తెలిపారు. ప్రభుత్వ భూములను ఎడాపెడా అమ్ముతూ భవిష్యత్తు తరాలకు గజం జాగా కూడా లేకుండా కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తోందన్నారు. ఇకనైనా రేవంత్‌రెడ్డి ప్రభుత్వం పూలే ఆశయాలను మాటల్లో కాకుండా చేతల్లో చూపాలని బండి సంజయ్ కోరారు. పూలే దీనబంధు అనే పత్రికను స్థాపించి బీదల, కార్మికుల సమస్యలను సమాజానికి తెలిసేలా చేశారని బండి సంజయ్ కుమార్ ప్రస్తావించారు. అట్టడుగు వర్గాల్లో విజ్ఞానాన్ని నింపడానికి, పేదలను ఆదుకోవడానికి సర్వస్వం త్యాగం చేసిన మహోన్నతుడు పూలే అని చెప్పారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ పూలేను గురువుగా ప్రకటించుకున్నారంటే ఆయన గొప్పదనం ఏంటో అర్థమవుతుందని అన్నారు. సతీమణి సావిత్రీబాయి పూలేతో కలిసి విద్యా ఉద్యమాన్ని ప్రారంభించి ఏకంగా 52 పాఠశాలలను ప్రారంభించి వేలాది మంది పేదలకు అక్షర జా&ఝునాన్ని అందించిన మహనీయుడు జ్యోతిరావు పూలే అని కొనియాడారు. స్వాతంత్ర్యం÷-ర రాని రోజుల్లోనే నిర్బంధాలను, అణిచివేతలను తట్టుకుంటూ అణగారిన వర్గాల ప్రజల జీవితాల్లో వెలుగులు తెచ్చేందుకు జ్యోతిరావు పూలే చేసిన కృషి చిరస్మరణీయమని కీర్తించారు.

## పంటకొనుగోళ్లలో తీవ్ర నిర్లక్ష్యం

నిరక్ష్యం వహిస్తోందని మాజీ మంత్రి, సిద్దిపేట బిఆర్ఎస్ ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా కాంగ్రెస్ ప్రభుత్వ అలసత్వంతో రైతులు ఇబ్బంది పడుతున్నారని ఆగ్రహించారు. శనివారం సిద్దిపేట వ్యవసాయ మార్కెట్ యార్డ్‌ని హరీశ్‌రావు సందర్శించారు. పొద్దు తిరుగుడు, మొక్కజొన్న ధాన్యాన్ని నాలుగు రోజుల నుంచి కొనుగోలు చేయడం లేదని హరీశ్‌రావుకి రైతులు విన్నవించారు. అన్నదాతల సమస్యలు విని అధికారులతో ఫోన్‌లో మాట్లాడి వెంటనే సమస్య పరిష్కరించాలని ఆదేశించారు. పూలే జయంతీ సందర్భంగా రాష్ట్ర ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు మీడియాతో మాట్లాడారు. రైతుల పట్ల కాంగ్రెస్ సర్కార్ చిన్నచూపు చూపుతోందని ధ్వజమెత్తారు. నారాయణఖేడ్, ఆదిలాబాద్, నిజామాబాద్ కేంద్రాల్లో మొక్కజొన్న కొనుగోలు సెంటర్‌లను ఎందుకు ప్రారంభించలేదని ప్రశ్నించారు. వెంటనే కొనుగోలు సెంటర్‌లు ప్రారంభించి మద్దతు ధర ఇవ్వాలని డిమాండ్ చేశారు. మార్కెట్ యార్డ్‌లను అధికారులు సందర్శించాలని అన్నారు. చాలా చోట్ల కొనుగోలు సెంటర్‌లు ప్రారంభించకపోవడంతో తక్కువ ధరకు అమ్ముకుని రైతులు నష్టపోతున్నారని చెప్పారు. సీఎం రేవంత్‌రెడ్డి పంట మార్పిడి చేయమని చెబుతున్నారు.. కానీ రైతులు పంట మార్పిడి చేస్తే వాటిని కొనే దిక్కు లేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను ఇబ్బంది పెడుతోందన్ని÷ర్ అయ్యారు. పలు జిల్లాల్లో వడగళ్ల వర్షాల వల్ల పంట నష్టపోయిన రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. రైతులకు సమయానికి రైతు బంధు ఇవ్వాలని కోరారు. బీసీలను రేవంత్‌రెడ్డి ప్రభుత్వం దగా చేసిందని దుయ్యబట్టారు. బీసీ డిక్లరేషన్ పేరుతో రేవంత్‌రెడ్డి బీసీలను మోసం చేశారని ఆగ్రహించారు. కేసీఆర్ హయాంలో అన్ని కుల వృత్తులను ప్రోత్సహించామని చెప్పుకొచ్చారు. బీసీ విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను వెంటనే కాంగ్రెస్ ప్రభుత్వం విడుదల చేయాలని హరీశ్‌రావు డిమాండ్ చేశారు.

## 200కు పైగా సీట్లలో గెలుస్తున్నాం

అన్నాడీఎంకే ఎలాంటి సిద్ధాంతాలు లేకుండా ఢిల్లీలోని బీజేపీకి మరబొమ్మలా మారిందని అన్నారు. తమ ఐదేళ్ల ద్రవిడియన్ తరహా పాలనలో లెక్కలేనన్ని సంక్షేమ పథకాలు అమలు చేశామని, కలైంజ్ఞర్ మహిళా సాధికారతా పథకం కింద నెలకు రూ.1000 ఆర్థిక సాయం, మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, పాఠశాల పిల్లలకు బ్రేక్‌ఫాస్ట్ స్కీమ్, రెండు లక్షల మంది రైతులకు ఉచిత విద్యుత్ కనెక్షన్లు ఇచ్చామని చెప్పారు. 'ప్రజలకు మా పార్టీ పట్ల అపారమైన ప్రేమ, నమ్మకం ఉన్నాయి. సెక్యులర్ ప్రొగ్రెసివ్ అలయెన్స్ 200కు పైగా సీట్లలో గెలిచి ద్రవిడియన్ మోడల్ 2.0 ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుంది' అని స్టాలిన్ తెలిపారు. కాంగ్రెస్‌తో సీట్ల పంపకాల వ్యవహారంలో ఈసారి సంక్లిష్టంగా మారడంపై అడిగినప్పుడు, సీట్ల కేటాయింపు విషయంలో అలాంటివి మామూలేనని, అయితే చర్చలు సుహృద్భావ వాతావరణంలో ముగిసాయని చెప్పారు. కూటమిలోని నేతలు, కార్యకర్తలు సమష్టిగా అభ్యర్థుల విజయానికి కృషి చేస్తున్నారని చెప్పారు. 2019 నుంచి తమ కూటమి మరింత బలపడిందని, మరిన్ని పార్టీలు వచ్చి చేరాయని చెప్పారు. తమిళనాడులోనే కాకుండా పుదుచ్చేరిలోనూ తమ కూటమి గెలుపు సాధిస్తుందని చెప్పారు. ఏప్రిల్ 9న పుదుచ్చేరి అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ ముగిసింది. ముఖ్యమంత్రి కుటుంబం పవర్ సెంటర్‌లా వ్యవహరిస్తోందంటూ అన్నాడీఎంకే చీఫ్ ఎడప్పాడి పళనిస్వామి ఆరోపణలను స్టాలిన్ కొట్టివేశారు. పళనిస్వామి కట్టుకథలపై తాను స్పందించాల్సిన పనిలేదని అన్నారు. రాష్ట్రంలో మహిళలపై నేరాలపై పళనిస్వామి చేస్తున్న ఆరోపణలను ప్రస్తావిస్తూ, పొల్లాచ్చి లైంగిక దాడుల ఘటన పళనిస్వామి సారథ్యంలోని అన్నాడీఎంకే అవకతవకల పాలనకు ఒక నిదర్శనమని, అప్పటి మహిళా ఐపీఎస్‌పై కూడా లైంగిక వేధింపులు జరిగాయని చెప్పారు. మహిళల భద్రతపై కానీ, శాంతిభద్రతలపై కానీ పళనిస్వామికి మాట్లాడే అర్హత ఎక్కడిదని ప్రశ్నించారు. తమిళనాడును గుట్కా గిడ్డంగిగా ఆయన మార్చారని, తాము అధికారంలోకి వచ్చాక కఠిన చర్యలు తీసుకుని గుట్కా సహా మాదకద్రవ్యాలను తుడిచిపెట్టామని, కఠిన చర్యలు తీసుకున్నామని చెప్పారు. ఉద్యోగాలు చేసే మహిళల భద్రతకు హాస్టళ్లు ఏర్పాటు చేశామని, మహిళలపై నేరాలకు కఠిన చర్యలు అమలయ్యేలా సంబంధిత చట్టాలలో మార్పులు చేశామని స్టాలిన్ చెప్పారు. తమిళనాడులో వర్కింగ్ ఉమెన్స్ ఎక్కువనీ, వారి భద్రతకు తాము భరోసాగా ఉన్నామని తెలిపారు.

# సంస్థాన్ లో ఘనంగా మహాత్మ జ్యోతిరావు పూలే 199వ జయంతి వేడుకలు





**సంస్థాన్ నారాయణపూరశీ, ఏప్రిల్ 11(ప్రభాత సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపూరశీ మండల కేంద్రంలో మహాత్మ జ్యోతిరావు పూలే 199వ జయంతి వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం బీసీ యువజన సంఘం మునుగోడు నియోజకవర్గ అధ్యక్షులు వీరమళ్ళ కార్తీక్ గౌడ్ ఆధ్వర్యంలో విజయవంతంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మహాత్మ జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలలు అర్పించి, ఆయన సమాజ సంస్కరణల పట్ల చేసిన విశిష్ట సేవలను స్మరించుకున్నారు. సమానత్వం, విద్యా ప్రాధాన్యత, సామాజిక న్యాయం కోసం ఆయన చేసిన కృషి ఈ తరానికి మార్గదర్శకంగా నిలుస్తుందని నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్థానిక సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి హాజరై కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రసంగించారు. మహాత్మ జ్యోతిరావు పూలే ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆచరణలో పెట్టాలని, సమాజ అభివృద్ధి కోసం కలిసి పనిచేయాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి గణం నరసింహ, మండల అధ్యక్షుడు బొల్లెపల్లి లక్ష్మణ్, యువజన సంఘం అధ్యక్షుడు కొప్పు రామకృష్ణ, మల్లారెడ్డిగూడెం సర్పంచ్ అన్నం మల్లేష్ , కొత్తగూడెం సర్పంచ్ బీరయ్య , అల్లం దేవి చెరువు సర్పంచ్ సుర్వి సౌజన్య రాజు , పుట్టపాక సర్పంచ్ గజం అనిత సత్యనారాయణ , సర్వేల్ సర్పంచ్ చిలక రాజు చందన రాజు , బిఆర్ఎస్ పార్టీ మండల కన్వీనర్ నర్రి నరసింహ,మాజీ ఎంపిటిసి బచ్చనగొని గాలయ్యసిపిఐ పార్టీ మండల కార్యదర్శి దుబ్బాక భాస్కర్,కుమ్మరి హక్కుల పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షులు చిలువేరు అంజన్న, కాంగ్రెస్ పార్టీ జిల్లా సభ్యులు కత్తుల లక్ష్మయ్య, ఉప సర్పంచ్లు ఎలిజాల శీను, బండమీది కిరణ్, వార్డు సభ్యులు అమరేందర్, బల్గురి శివ,గీత పనివారాల సంఘం జిల్లా కార్యదర్శి పందుల యాదగిరి, బిజెపి జిల్లా నాయకులు సురపల్లి శివాజీ, బీసీ సాధన సమితి రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ ఉప్పల వెంకటేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు బైకని నరేందర్ ,పద్మశాలి యువజన సంఘం అధ్యక్షులు సాయి, పద్మశాలి సంఘం అధ్యక్షులు సురపల్లి జనార్ధన్, అఖిల భారత గౌడ సంఘం నాయకులు సుర్వి లింగస్వామి, గుండు లింగస్వామి, గుండు రాజు , బీసీ సంక్షేమ సంఘం మండల ఉపాధ్యక్షుడు ఉప్పరగోని రాజు,బీసీ యువజన సంఘం నాయకులు శ్రీకాంత్ సుర్వి, బీసీ యువజన సంఘం మండల ప్రధాన కార్యదర్శి కొత్త భాను,యువజన సంఘం మండల ఉపాధ్యక్షుడు నవీన్ కొల్లూరు, టిఆర్ఎస్ యూత్ నాయకుడు పానుబోతు తరుణ్ నాయక్, ఉప్పల అంజయ్య, పల్లె గోపాల్ రెడ్డి, ఈద మల్లయ్య, ఎర్రోళ్ల లింగయ్య, బద్దుల యాదగిరి,చిలువేరు శంకర్ ,చిలువేరు సైదులు, బద్దుల మురళి, పల్సం శివ, గాజుల సురేష్ ,గాదె సాయి వంశీ తదితరులు పాల్గొన్నారు. ఇదే సందర్భంగా మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహం ఏర్పాటు కోసం స్థలం కేటాయించాలని బీసీ యువజన సంఘం తరపున విజ్ఞప్తి చేయగా, స్థానిక సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి సానుకూలంగా స్పందించి, స్థలం కేటాయించేందుకు ముందుకు రావడం హర్షణీయ విషయం. ఈ నిర్ణయం స్థానిక ప్రజలలో ఆనందాన్ని కలిగించింది. చివరగా, మహాత్మ జ్యోతిరావు పూలే ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకు బీసీ సంక్షేమ యువజన సంఘం కట్టుబడి పనిచేస్తుందని, భవిష్యత్తులో మరిన్ని సామాజిక సేవా కార్యక్రమాలు చేపడతామని నాయకులు తెలిపారు.



## అడ్డంకులు అడ్డుకాలేవు హోప్ సేవలు భేష్....

**చందానగర్ ప్రభాత సూర్య:** హోప్ ఫౌండేషన్ చైర్మన్ కొండ విజయ్ కుమార్ సేవలు మరవలేనివి అని, సమాజానికి తనవంతుగా కొంత సేవ చేయాలనే మానవత దృక్పథంతో అన్న దానంతో పాటు అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని,హోప్ సేవలు భేష్ అని అన్న దాన కార్యక్రమంలో పాల్గొన్న స్థానికులు అభినందించారు... ప్రతి వారం నిర్వహిచే అన్న దాన కార్యక్రమంలో భాగంగా ఈ శనివారం 179వ వారం అన్న వితరణ కార్యక్రమం గంగారంలోని హోప్ కార్యాలయం ఆవరణలో నిర్వహించిన కార్యక్రమంలో విజకుమార్ పాల్గొని ప్రజలకు అన్న ప్రదాలు వడ్డించారు ...ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రజలు అధిక సంఖ్యలో విచ్చేసి భోజనాలు చేయడం చేయాలా అరుదుగా జరుగుతుందాని అన్నారు. ప్రజలకు ఎలాంటి అసౌకర్యం జరగకుండా హోప్ సభ్యులు అన్ని జాగ్రత్తలు తీసుకొని వారికి ఏలోటు లేకుండా చేసుకోవటం గొప్ప విషయమని తెలిపారు. అనేక సేవకార్యక్రమలు చేస్తున్న హోప్ ఫౌండేషన్ చర్మన్ తో పాటు సభ్యులను అభినందించారు...ఈ కార్యక్రమంలో హోప్ ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

**తుర్కపల్లి, ఏప్రిల్ 11 ప్రభాతసూర్య:** తుర్కపల్లి మండలం నాగాయపల్లి గ్రామానికి చెందిన ధరావత్ వెంకటేష్ మరణించడంతో ఆయన కుటుంబానికి శ్రీ పలుగుల మైసమ్మ పెయింటింగ్ యూనియన్ అసోసియేషన్ తరపున 50 కిలోల బియ్యము ,5 కేజీల నూనె ,10 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షుడు రాజు కోశాధికారి సంతోష్ మాజీ కోశాధికారి పిడుగు శ్రీశైలం, జనరల్ సెక్రెటరీ బోల శ్రీశైలం రెడ్ల వెంకటేశం ధరావత్ రవి, మాజీ ఉపాధ్యక్షులు ఉషణ్,ఆకుల రాజు, కనకరాజు, స్వామి, వనిత్ కుమార్ ,సాయి, శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు



## గణితశాస్త్రంలో అఫ్సర్ అహ్మద్ కు పీహెచ్.డీ.



**పటాన్చెరు, ఏప్రిల్ 11,(ప్రభాత సూర్య ):** మండలం లోని గీతం స్కూల్ ఆఫ్ సైన్స్, గణిత, గణాంక శాస్త్ర విభాగం పరిశోధక విద్యార్థి అఫ్సర్ అహ్మద్ డాక్టరేట్ కు అర్హత సాధించారు. 'రెండు గిడ్డంగుల వ్యవస్థలో క్షీణించే వస్తువుల నిల్వల ఆప్టిమైజేషన్ అంశాలపై ఒక అధ్యయనం' చేసి, ఆయన సిద్ధాంత వ్యాసాన్ని సమర్పించారు. ఈ పరిశోధనకు మార్గదర్శనం వహిస్తున్న గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ గణాంక శాస్త్ర విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ కృష్ణ కుమ్మరి శనివారం విడుదల చేసిన ప్రకటనలో ఈ విషయాన్ని వెల్లడించారు. ఈ డాక్టరల్ పరిశోధన, పర్యావరణ సుస్థిరతను పరిగణనలోకి తీసుకుంటూ, త్వరగా పాడైపోయే వస్తువుల నిల్వల నిర్వహణను ఆప్టిమైజ్ చేయడానికి ఒక అధునాతన నమూనాను అందిస్తుందని తెలిపారు. ఈ అధ్యయనం, నిల్వ, రవాణా సామర్థ్యాన్ని పెంచడానికి రూపొందించిన రెండు గిడ్డంగుల వ్యవస్థపై దృష్టి పెడుతుందన్నారు. హరిత సాంకేతికతలను అవలంబించడం ద్వారా కార్బన్ ఉద్గారాలను తగ్గించడంపై ఇది గట్టిగా ప్రయత్నించినట్టు పేర్కొన్నారు. ధరపై ఆధారపడిన డిమాండ్, పాక్షిక బ్యాక్ లాగింగ్, కాలంతో పాటు మారే నిల్వ ఖర్చులు వంటి కీలకమైన ఆచరణాత్మక అంశాలను పొందుపరుస్తూ, ఈ పరిశోధన ఆధునిక సరఫరా గొలుసు నిర్వహణ కోసం ఒక సమగ్రమైన, వాస్తవికమైన ఫ్రేమ్ వర్కును అందిస్తుందని వివరించారు. సుస్థిరత-ఆధారిత వ్యూహాలను కార్యాచరణ సామర్థ్యంతో అనుసంధానించడం ద్వారా, లాభదాయకతను పర్యావరణ బాధ్యతతో సమతుల్యం చేయాలనుకునే వ్యాపారాలకు ఈ నమూనా విలువైన అంతర్దృష్టులను అందిస్తుందన్నారు. డాక్టర్ అఫ్సర్ అహ్మద్ సిద్ధాంత వ్యాసం పీహెచ్.డీ. పట్టాకు అర్హత సాధించడం పట్ల గీతం హైదరాబాదు అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డీ.ఎస్.రావు, గీతం రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, స్కూల్ ఆఫ్ సైన్స్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.రెజా, గణిత, గణాంక శాస్త్ర విభాగాధిపతి డాక్టర జాదవ్ గణేష్, పలు విభాగాల అధిపతులు, అధ్యాపకులు, సిబ్బంది తదితరులు అభినందించినట్టు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## మహాత్మ జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలవేసిన మున్సిపల్ చైర్మన్ ...



**ఆలేరు ఏప్రిల్ 11 ప్రభాత సూర్య:** ఆలేరు మున్సిపాలిటీ కార్యాలయంలో శనివారం మహాత్మ జ్యోతిరావు పూలే జయంతిని పురస్కరించుకుని మున్సిపల్ చైర్మన్ బీజాన బాలమణి భాస్కర్ మహనీయుడి చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు వానరాసి మరియమ్మ మార్కు, మల్లెల సరిత శ్రీకాంత్, జెట్ట నిరజ సిద్ధులు, పస్తం ఆంజనేయులు, జూకంటి సంపత్, పూల శివ, పాకాల మౌనిక హరీష్, పాసికంటి సంపత్, మైనార్టీ నాయకులు ఎండి సలీం మరియు మున్సిపల్ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## వాసాలమర్రి వద్ద పదేపదే ప్రమాదాలు,పట్టించుకోని అధికారులు

**తుర్కపల్లి ఏప్రిల్ 11 ప్రభాత సూర్య:** యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండలం వాసాలమర్రి గ్రామంలో ఉన్న కల్వర్టు (బ్రిడ్జి )వద్ద ప్రమాదాలు ఆగడం లేదు. గుంతలు గుంతల రోడ్లు,గత 10 రోజులలోనే మూడు లారీలు బోల్తా పడిన ఘటనలు. ఈ ప్రమాదాల్లో వందల సంఖ్యలో వాహనాల టైర్లు దెబ్బతిన్నాయి. ఇంతకుముందు జరిగిన ఒక ప్రమాదంలో లారీ డ్రైవర్ అక్కడికక్కడే మృతి చెందడం స్థానికులను కలచివేసింది. అదేవిధంగా గతంలో ఒక దాణా బండి మరియు పలువురు లారీలు బోల్తా పడిన ఘటనలు కూడా చోటుచేసుకున్నాయి. దీంతో ఈ రహదారి ప్రమాదాలకు ప్రధాన రహదారిగా మారింది. రోడ్డుదుస్థితి, సరైన హెచ్చరిక బోర్డులు లేకపోవడం, కల్వర్టు వద్ద సురక్షిత చర్యలు లేకపోవడం ప్రమాదాలకు ప్రధాన కారణాలుగా గ్రామస్తులు పేర్కొంటున్నారు. అధికారులు ఇప్పటికైనా స్పందించి రోడ్డును తక్షణమే మరమ్మతు చేయాలని, సిగ్నల్ బోర్డులు ఏర్పాటు చేయాలని వారు డిమాండ్ చేస్తున్నారు. ఈ మార్గం ద్వారా పొలాలకు వెళ్లే రైతులు, గ్రామస్తులు ప్రాణాలను అరిచేతుల్లో పెట్టుకొని ప్రయాణిస్తున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## అన్నారంలో ఈనెల 13,14 తేదీలలో నిర్వహిస్తున్న మహిళా కూలీల రాష్ట్ర క్లాసులను జయప్రదం చేయండి

### మహిళా కూలీల జిల్లా కన్వీనర్ రాచకొండ రాములమ్మ



**భువనగిరి, ఏప్రిల్ 11(ప్రభాత సూర్య):** వరంగల్ జిల్లా పర్వతగిరి మండలం దేవుని అన్నారంలో ఈనెల 13, 14 తేదీలలో నిర్వహిస్తున్న తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం మహిళా కూలీల రాష్ట్ర స్థాయి శిక్షణా తరగతులను జయప్రదం చేయాలని మహిళా కూలీల జిల్లా కన్వీనర్ రాచకొండ రాములమ్మ ఒక ప్రకటన ద్వారా కోరినారు. రోజురోజుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న విధానాల వల్ల మహిళలు అందులో వ్యవసాయ కూలీలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. జాతీయ గ్రామీణ ఉపాధనలో నూటికి 80 శాతం పైగా మహిళలు పనిచేస్తూ ఉపాధి పొందుతున్నారని అలాంట ఉపాధి హామీనే కేంద్రంలోని మోడీ ప్రభుత్వం రద్దుచేసి కొత్త చట్టం తెచ్చి కూలీలకు కొత్త కొత్త సమస్యలను సృష్టిస్తున్నారని విమర్శించారు. రెండు పూటల ఫోటో, ఈ కేవైసీ సిస్టము తేవడం వల్ల చాలామంది కూలీలు రెండు మూడు కిలోమీటర్లు నడిచి పోయి పని కోసం ఫోటో దిగితే తమ ఫోటో ఈ కేవైసీలో రాకపోవడం వల్ల తిరిగి ఇంటికి వెళ్లడం వల్ల ఆ రోజు కూలిని కూలిపోతున్నారని అన్నారు. మరోపక్క పని ప్రదేశంలో మౌలిక వసతులు లేక అనేక మంది మహిళలు వడదెబ్బతో చనిపోతున్నారని ఆవేదన వెలిబుచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు భూమిలేని పేదలందరికీ ప్రధానంగా మహిళలకు సంవత్సరానికి 12 వేల రూపాయలు ఇస్తామని చెప్పి డబ్బులు ఇవ్వకపోగా ఉపాధి హామీ జాబు కార్డు కోసం దరఖాస్తు చేసుకుంటే రెండు సంవత్సరాల నుండి జాబు కాడ కూడా ఇచ్చే పరిస్థితి లేదని అన్నారు. గెలుపు కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు హామీలు ఇవ్వరు అమలు చేయకపోవడం పరిపాటిగా మారిందని ఎద్దేవ చేశారు. ఇప్పటికైనా మహిళలకు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. రెండు రోజులపాటు నిర్వహిస్తున్న రాజకీయ శిక్షణ తరగతులలో వ్యవసాయ మహిళా కూలీలు ఎదుర్కొంటున్న సమస్యల పైన చర్చించి ఉద్యమ కర్తవ్యాలను రూపొందిస్తారని ఈ క్లాసులకు జిల్లాలోని మహిళా కూలీలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని రాములమ్మ తెలియజేశారు.

## నల్గొండ డంపింగ్ యార్డ్ సందర్శించి పరిశీలించిన మిర్యాలగూడ ఎమ్మెల్యే బిఎల్ఆర్

మిర్యాలగూడ ఏప్రిల్ 11:- (ప్రభాత సూర్య) నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ లోని డంపింగ్ యార్డును మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ నల్గొండ మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డితో కలిసి నల్గొండ డంపింగ్ యార్డును శనివారం సందర్శించి చెత్త రీసైక్లింగ్ మిషినరిని పరిశీలించారు. పరికరాల పని విధానం దాని నిర్వాహనకు అయ్యే ఖర్చు వివరాలు అడిగి తెలుసుకున్నారు. అతి త్వరలోనే మిర్యాలగూడ డంపింగ్ యార్డ్ లోని చెత్త అంతా రీసైకిల్ చేసి చెత్తను తొలగించేందుకు కృషి చేస్తున్నామన్నారు. ఆయన వెంట మున్సిపల్ చైర్మన్ సిహెచ్.సుధా బాలకృష్ణ, వైస్ చైర్మన్ గుడిపాటి శిరీష నవీన్, పట్టణ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ జి.శ్రీనివాస్, డిఇఇ ఎం.వెంకన్న, ఇతర నాయకులు అధికారులు పాల్గొన్నారు.





## మహాత్మ జ్యోతిరావు పూలే ఆశయ సాధనకు మనమంతా కృషి చేయాలి

**తుర్కపల్లి. ఏప్రిల్ 11 ప్రభాతసూర్య:** మహాత్మ జ్యోతిరావు పూలే ఆశయ సాధనకు కృషి చేయాలని తహసిల్దార్ రవికుమార్ అన్నారు .శనివారం తుర్కపల్లి మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయం ఆవరణలో మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, అంటరానితనాన్ని రూపుమాపడానికి కృషిచేసిన సామాజిక కార్యకర్త ,మహిళ విద్యాభివృద్ధికి మార్గదర్శి అని అన్నారు. నిత్య స్ఫూర్తి ప్రదాత వివక్ష లేని మానవత్వ సమాజం కోసం జీవితాంతం శ్రమించిన గొప్ప సామాజిక తాత్వవేత్త అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ జహంగీర్, రఘు రామారావు, సీనియర్ అసిస్టెంట్ సలీం, జూనియర్ అసిస్టెంట్లు, జీపీఓలు పాల్గొన్నారు.

## గంజాయి విక్రయిస్తున్న ఓ వ్యక్తిని చాకచక్యంగా పట్టుకున్న బాలానగర్ ఎక్సైజ్ పోలీసులు

1.10 కేజీల ఎండు గంజాయి... ఒక సెల్ ఫోన్ స్వాధీనం



**కూకట్ పల్లి, ఏప్రిల్ 11 (ప్రభాత సూర్య) :** సనత్ నగర్ రైల్వేస్టేషన్ రోడ్డులో గల రామాలయం సమీపంలో ఓ వ్యక్తి గంజాయి విక్రయిస్తున్నాడన్న పక్క సమాచారం మేరకు బాలానగర్ ఎక్సైజ్ పోలీసులు దాడులు నిర్వహించి 1.10 కేజీల గంజాయిని పట్టుకున్నారు. వివరాల్లోకి వెళితే జిల్లా ప్రోహిబిషన్, ఎక్సైజ్ అధికారి, మేడ్చల్ ఆదేశానుసరం, ఆ ప్రాంతంలో సోదాలు నిర్వహించగా పాతలోత్ దుర్గా ప్రసాద్(24) వద్ద ఉన్న బ్యాగుని సోదా చేయగా అందులో 1.10 కేజీ ల ఎండు గంజాయి లభించింది. అదుపులోకి తీసుకున్న బాలానగర్ ఎక్సైజ్ పోలీసులు అతని వివరాలు అడుగగా! అతని పేరు పాతలోత్ దుర్గా ప్రసాద్, తండ్రి రాములు, రామకృష్ణ నగర్, అస్బెస్టాస్ కాలనీ నివాసం ఉంటున్నానని తెలిపాడు. అతను ఈ గంజాయి ని మహారాష్ట్ర లోని పర్లీలో ఒక గుర్తుతె లియని వ్యక్తి వద్ద రూ. 25,000 లకు విక్రయించానని, దానిని ఇక్కడ అవసరం ఉన్నవారికి చిన్న చిన్న ప్యాకెట్లుగా చేసి అమ్ముతానని తెలిపినాడు. అతని వద్ద లభించిన గంజాయిని, మొబైల్ ఫోన్ ను స్వాధీనపరచుకొని, కేసును నమోదు చేసి, రిమాండుకు తరలించారు.

## రైతుల పండించిన పంటలకు మద్దతు ధర అమలు చేయాలి

మహిళా రైతులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు వర్తింపజేయాలి

రంగారెడ్డి జిల్లా రైతు సంఘం అధ్యక్షుడు కొంతం మాధవ రెడ్డి



**తుర్కయంజాల్,ప్రభాత సూర్య:** అఖిల భారత కిసాన్ సభ లక్నోలో ఎన్జీరంగా, ఆచార్య నరేంద్ర దేవ్, స్వామి సహజ నందు సరస్వతి, రాం మనోహర్ లోహియా,బకింమ్ ముఖర్జీ, తదితర నాయకత్వంలో ఆవిర్భవించిందని, తెలంగాణ రైతు సంఘం రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు కొంతం మాధవరెడ్డి అన్నారు.శనివారం అబ్దుల్లాపూర్ మెట్టు మండలం,కోహెడ గ్రామంలోని సురవరం సుధాకర్ రెడ్డి కాలనీలో రైతు సంఘం జెండాను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా కొంతం మాధవరెడ్డి మాట్లాడుతూ, పంటలకు మద్దతు ధరల గ్యారెంటీ చట్టం చేయాలని, రుణమాఫీ చట్టం చేయాలని, భారత్,అమెరికా వాణిజ్య ఒప్పందం రద్దు చేయాలని, గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని అమలు చేయాలని,విద్యుత్తు సవరణ బిల్లును ఉపసంహరించాలని, పెండింగ్ సాగునీరు ప్రాజెక్టులన్నింటినీ పూర్తి చేయాలని, 2026 మహిళా రైతుల సంవత్సరం సందర్భంగా మహిళా రైతుల వివరాలను సేకరించాలని, మహిళా రైతులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అన్నింటినీ వర్తింపచేయాలని కవులు రైతులకు రైతు భరోసా ఇవ్వాలని, పంటలన్నింటికీ మద్దతు ధరలను ప్రకటించి అమలు చేయాలని, కొంతశీ మాధవరెడ్డి, రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో రైతు నాయకులు బి ఎల్లేష్,ఎస్ కే ముజీబ్,ఆర్ దేవేందర్,ఎన్ పద్మ,సిపిఐ పార్టీ గ్రామ శాఖ కార్యదర్శి ఆర్ అండాలు,ఏ అంజమ్మ,బి సత్తమ్మ, ఎండి పర్వీన్ తదితరులు పాల్గొన్నారు.





# అమీన్పూర్‌లో భారీ కూల్చివేతలతో ప్రభుత్వ భూములను కాపాడుకునే చర్యలు

## రెవెన్యూ, హైడ్రా సిబ్బంది సుమారు 2,000 మందితో ఆపరేషన్

**అమీన్ పూర్, ఏప్రిల్ 11,(ప్రభాత సూర్య ):** మండలంలోని శనివారం ఉదయం, సంగారెడ్డి జిల్లా అమీన్పూర్ మండలం ఐలాపూర్ గ్రామంలో నిర్వహించిన భారీ కూల్చివేతలు కొనసాగాయి. ఈ ఆపరేషన్‌లో రెవెన్యూ, హైడ్రా సిబ్బంది, పోలీసు బందోబస్తు కలిపి సుమారు 2,000 మంది పాల్గొన్నారు. ఐలాపూర్లో అనుమతులు లేకుండా నిర్మించిన ఆరు అంతస్తుల భవనాన్ని అధికారులు కూల్చివేశారు. న్యాయవాది గెస్ట్ హౌస్ కూడా కూల్చివేతకు గురయ్యింది ఇంకా, 1998 నుండి కోర్టు స్టే ఉన్నప్పటికీ, నిబంధనలకు విరుద్ధంగా నిర్మించిన న్యాయవాది ముఖీంకు చెందిన గెస్ట్ హౌస్ ను కూడా అధికారులు కూల్చివేశారు. ఈ చర్యతో



కబ్జాదారులు పగ్గం కోల్పోయినట్లయ్యారు. కిష్టారెడ్డిపేటలో నివాసీకులకు షాక్45 కుటుంబాలకు ఖాళీ చేయాలంటూ నోటీసులు జారీ కిష్టారెడ్డిపేటలోని కేఏ రెసిడెన్సీ, క్రిస్టల్ డెవలపర్స్ భవనాల్లో నివసిస్తున్న 45 కుటుంబాలను అధికారులు ఖాళీ చేయించారు. అనుమతులు లేకుండా నిర్మించిన ఈ భవనాల్లో నివసిస్తున్న వారిని అధికారులు రాత్రి తర్వాతి దశలో తరలించారు. ప్రభుత్వ భూములపై కబ్జాలను తొలగించేందుకు హైడ్రా ఆపరేషన్ ఈ చర్యలు, ప్రభుత్వ భూములపై అక్రమ కబ్జాలను తొలగించేందుకు చేపట్టిన హైడ్రా చర్యల్లో భాగంగా ఉన్నాయి.

# ఘనంగా మహాత్మా జ్యోతి రావు పూలే జయంతి..

శేరిలింగంపల్లి ప్రభాత సూర్య : సామాజిక విప్లవ జ్యోతి మహాత్మ జ్యోతిరావు పూలే జయంతిని బిసి ఐక్యవేదిక బీసీ కులాల సంఘాల అధ్యక్షులు బేరీ రామచంద్ర యాదవ్ ఆధ్వర్యంలో రాష్ట్ర ముఖ్య కార్యాలయం వద్ద మహాత్మ పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి పూలతో సత్కరించి శ్రద్ధాంజలి ఘటించి నివాళులర్పించి ఘనంగా నిర్వహించడం జరిగింది. మహాత్మ పూలే 1827 ఏప్రిల్ 11న మహారాష్ట్ర సాతారా జిల్లాలో గోవిందరావు పూలే చిన్నబాయి దంపతుల కు జన్మించారు. ఆనాటి కట్టుబాట్లకు సంస్థానా ధీశూల దౌర్జన్యాలకు భరించి బానిసత్వ పేదలు అష్ట కష్టాలుబ్రతుకుల్లో ఉన్న సమయం జ్యోతిరావు పూలే రూపంలో ఒక సామాజిక విప్లవ ఉద్యమ వీరుడు జన్మించడం గొప్ప విశేషం మహాత్మపూలే తన భార్య అయిన సావిత్రిబాయి పూలే కి స్వయంగా చదువు చెప్పి మహిళలకు ముఖ్యంగా ఉన్న సమస్యలపై , మహిళలపై జరుగుతున్న అత్యాచారాలను అరికట్టి అందరూ ఆడపిల్లలు కూడా చదువుకునాలనీ సావిత్రిబాయి పూలేను మొట్టమొదటి ఉపాధ్యాయ మహిళగా తీర్చిదిద్ది చదువు నేర్పించి మహిళలకు అంతవరకు చదువు అనేది లేకుండా చేసిన సంస్థానా ధీశూల బ్రిటిష్ వాళ్ల దౌర్జన్య కాండ అదే విధంగా ముస్లిం రాజులకు కూడా ఎదురు తిరిగి పోరాడి ఆడపిల్లలకు చదువు చెప్పిన ఘనత పూలే భార్య మహాత్మ పూలే కి దక్కుతుంది అధ్యక్షులు బేరి



రామచంద్ర యాదవ్ మాట్లాడుతూ ప్రస్తుతం కూడా భారతదేశంలో కులం పేరుతో మతం పేరుతో పేదరికంతో మగ్గుతున్న ప్రజలు దాన్ని ఈడ్చుకుంటూ ఉంటే మన నాయకులు విద్య వైద్యం రాజకీయ సామాజిక ఆర్థిక ఎలాంటి న్యాయం జరగకుండా కేవలం డబ్బున్న వాళ్ళే అధికారం ఉన్నవాళ్లే దోచుకుని దాచుకుని జీవిస్తున్నారు సామానత్వ పోరాటంలో సంఘసంస్కర్త మాత్మ జ్యోతి రావు పూలే ని జ్ఞాపకం తెచ్చుకుంటూ ఉద్యమిద్దాం, రండీపోరాటం చేద్దాం అధికారం సాధిద్దాం అన్నిటికీ నిలబడదామని రామచంద్ర యాదవ్ పిలుపునిచ్చారు బీసీ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఆర్కే సాయన్న ముదిరాజ్ మాట్లాడుతూ.. భారతదేశంలో స్వతంత్రం వచ్చి ఇన్నేళ్లయిన పేద బడుగు బలహీన వర్గాలైన బహుజనులకు విద్య వైద్యం కనీస అవసరాలకులను నోచుకోలేని చేతినిండా పని కడుపునిండా అన్నం అనే సిద్ధాంతంతో ఎంతోమంది సామాజిక విప్లవకారులు ముందుకు వచ్చిన నక్సలైట్ల రూపంలో ఉన్న పేదల కోసం పోరాడిన వాళ్ళని కూడా మట్టు పెట్టడం అనేది జరుగుతుంది కాబట్టి బహుజనులారా ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ సోదర సోదరీమణులారా ముందుకు రండి మహాత్మా జ్యోతిరావు పూలే యొక్క అడుగుజాడల్లో ఆయన చూపిన దారిలో ఐక్యమత్యంగా పోరాడి ఏకమై అధికారం సాధిద్దాం మన ఓట్లు మనం వేసుకుందామని బహుజనులైన ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వర్గాలకు సాయన్న పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో బేరి రామచంద్ర యాదవ్ తో పాటు వర్కింగ్ ప్రెసిడెంట్ కొంటు ముకుందం మాజీ మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు సలహాదారు కృష్ణమోహన్ బిసి ఫెడరేషన్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఆర్కే సాయన్న ముదిరాజ్ యువజన అధ్యక్షుడు కొంటూ సుమన్ రాష్ట్ర ఆర్గనైజర్ సెక్రెటరీ హరికృష్ణ చారి మాధవరావు ముఖ్య సలహాదారు కృష్ణమోహన్ పెద్దలు నాయకులు తదితరులు పాల్గొని మహాత్మ జ్యోతిరావు పూలే యొక్క జన్మదినాన్ని గొప్పగా ఘనంగా జ్యోతిరావు పూలే జ్యోతిరావు పూలే బాటలో ఉద్యమిధం నినాదాలతో జరుపుకున్నారు కొంటూ సుమన్ తన సందేశంలో యువతకు పిలుపునిస్తూ మనకు ఈ కాలంలో కూడా జరుగుతున్న అన్యాయాలు ఎదిరించి అధికారమే అంతిమ లక్ష్యంగా పోరాడుదాం అని పిలుపునివ్వడం జరిగింది.

# విద్యతోనే సామాజిక సమానత్వం సాధ్యం

## బీసీ జేఏసీ మిర్యాలగూడ పట్టణ అధ్యక్షులు బంటు వెంకటేశ్వర్లు ముదిరాజ్

## మహాత్మా జ్యోతిరావుపూలే -సావిత్రిబాయ్ పూలే దంపతులకు భారతరత్న ప్రకటించాలి

**ప్రభాత సూర్య //మాడుగుల పల్లి (ఏప్రిల్ 11)ప్రతినిధి :** జ్యోతిరావు పూలే ఆశయాలు సమాజ నిర్మాణానికి దిశానిర్దేశంసంఘ సంస్కర్త బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి మహాత్మాజ్యోతిరావ్ పూలే గారి 199.వ జయంతి సందర్భంగా బీసీ జేఏసీ ఆధ్వర్యంలో ఘనమైన నివాళులు బీసీ యువత ముఖ్యంగా మహాత్మాజ్యోతిరావ్ పూలే -సావిత్రిబాయ్ పూలే ఆశయ సాధన కోసం కృషి చేయాలి. విద్యతోనే జీవితాల్లో సుస్థిరమైన మార్పులు సాధ్యమవుతాయన్న ఆశయంతో పోరాడిన మహనీయులు మహాత్మా జ్యోతిబా పూలే జీవితం అందరికీ ఆదర్శమని, ఆయన ఆశయాలను నెరవేర్చే దిశగా మనమంతా కృషి చేయాలని బీసీ జేఏసీ మిర్యాలగూడ పట్టణ అధ్యక్షులు బంటు వెంకటేశ్వర్లు ముదిరాజ్ .ఆధ్వర్యంలో స్థానిక మిర్యాలగూడ పట్టణంలో సాగర్ రోడ్ లో మహాత్మాజ్యోతిరావ్ పూలే విగ్రహానికి మరియు బీసీ బాలికల వసతి గృహంలో మరియు బీసీ బాలుర వసతి గృహంలో 199.వ జయంతి సందర్భంగా శనివారం రోజున ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి బీసీ జేఏసీ ఆధ్వర్యంలో ఘనంగా నివాళులర్పించారు. అనంతరం బంటు వెంకటేశ్వర్లు ముదిరాజ్ మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి,భారతీయ సామజిక



సంఘ సంస్కర్త, బడుగు బలహీన వర్గాల విద్యభివృద్ధికి బాటలు చూపిన విద్యావేత్త, సామాజిక విప్లవానికి పునాదులు వేసిన ఉద్యమకారుడు, సమ సమాజ స్థాపనలో భవితరాలకు స్ఫూర్తి ప్రదాత, కులవ్యవస్థ పై పోరాడిన యోధుడు, ఒకనాటి కుల, వర్ణ వ్యవస్థల వల్ల దళితులు, బడుగు, బలహీన వర్గాలు తీవ్ర వివక్షతకు గురయ్యారని, అలాంటి సమాజంలో 1827లోనే మహిళల అభ్యున్నతికి పూలే చేసిన కృషి అపూర్వమన్నారు. ఆయన భార్య సావిత్రిబాయి పూలేతో కలిసి బాలికల విద్య కోసం వారు చేసిన కృషి అందరికీ ఆదర్శనీయమన్నారు. ప్రభుత్వం బడుగు వర్గాల విద్యాభివృద్ధికి అనేక కార్యక్రమాలు చేపట్టిందన్నారు ఇప్పటికైనా మహాత్మా జ్యోతిరావు పూలే ఆశయ సాధన కొరకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు, శ్రీ మహాత్మా జ్యోతిరావు పూలే -సావిత్రి భాయ్ పూలే దంపతులకు భారతరత్న ప్రకటించాలి అని కోరారు ఈ కార్యక్రమంలో :బీసీ సంక్షేమ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు యర్రబెల్లి దుర్గయ్య రజక, బీసీ మహిళా సంఘం పట్టణ అధ్యక్షురాలు మండలి సావిత్రి, బీసీ వసతి గృహ బాలికల వార్డెన్ మంజుల మేడమ్, బీసీ యువజన నాయకులు సత్య ప్రకాష్ నాయుడు, బీసీ యువజన నాయకులు బంటు సైదులు ముదిరాజ్ వెంకన్న ఏడుకొండలు శ్రీనివాసరాజు హాజీ సలీమ్ కొండల్ సత్యం లలిత సంధ్య లక్ష్మమ్మ పావని హిమబిందు శ్రీజ వెన్నెల శ్రావణి ధనలక్ష్మి అంజలి వైష్ణవి భవాని సాయి రవి నవీన్ అజయ్ అఖిల్ తదితరులు పాల్గొన్నారు





# ఫ్యూచర్ సిటీ పేరిట భూ దందాలు

## కేటీఆర్ సంచలన ఆరోపణలు

రాష్ట్రంలో ఫ్యూచర్ సిటీ పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం భూ దందాలకు పాల్పడుతుంది

టిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు ఆరోపించారు

ప్రభాత సూర్య ప్రతినిధి ఇబ్రహీంపట్నం: రాష్ట్రంలో ఫ్యూచర్ సిటీ పేరుతో "కాంగ్రెస్ ప్రభుత్వం భూ దందాలకు పాల్పడుతోందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్కల్వకుంట్ల తారక రామారావు ఆరోపించారు. ఇబ్రహీంపట్నం నియోజకవర్గ బీఆర్ఎస్ విస్తృత స్థాయి సమావేశం ఆదిబట్ల సర్కిల్ బొంగ్లూర్‌లోని ప్రమిద కన్వెన్షన్ హాల్‌లో శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కేటీఆర్‌తో పాటు మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ,రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం రంగారెడ్డి జిల్లాలోని విలువైన భూములపై కన్నేసిందన్నారు. ఫ్యూచర్ సిటీ పేరుతో రైతుల భూములను స్వాధీనం చేసుకుంటూ రియల్ ఎస్టేట్ పేరుతో దందాలు చేస్తున్నారని ఆరోపించారు. ముచర్ల ఫార్మాసిటీ కోసం గత బీఆర్ఎస్ ప్రభుత్వం కేటాయించిన 14 వేల ఎకరాల భూములను ఇప్పుడు రియల్ ఎస్టేట్ వ్యాపారాలకు ఉపయోగిస్తున్నారని విమర్శించారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయలేదని, రైతు బంధు స్థానంలో రైతు భరోసా పేరుతో మోసం చేస్తున్నారని మండిపడ్డారు. భూ సమస్యలు పెరిగిపోయాయని, ధరణి వ్యవస్థలో పరిష్కరించిన సమస్యలు ఇప్పుడు మళ్లీ పెరిగాయని తెలిపారు. భూభారతి పేరుతో పెద్ద ఎత్తున భూ దందాలు జరుగుతున్నాయని ఆరోపించారు. ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో అధికార పార్టీ నాయకులు, అధికారులు కలిసి బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని, తమ ప్రభుత్వం వచ్చిన తర్వాత చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

సీఎంగా ఉన్న రేవంత్ రెడ్డి వ్యవహారశైలి సరైనది కాదని తీవ్రంగా విమర్శించారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయలేదని రైతుబంధు స్థానంలో రైతు భరోసా పేరుతో మోసం చేస్తున్నారని మండిపడ్డారు. భూ సమస్యలు రాష్ట్రంలో పెరిగిపోయాయని ఇప్పుడు మళ్లీ భూభారతి పేరుతో పెద్ద ఎత్తున భూ దందాలు జరుగుతున్నాయని ఆరోపించారు. ఇబ్రహీంపట్నం నియోజకవర్గం లో అధికార పార్టీ నాయకులు అధికారులు కలిసి టిఆర్ఎస్ ప్రజాప్రతినిధులను ఇబ్బందులకు గురిచేస్తున్నారని. తమ ప్రభుత్వం వచ్చిన తరువాత చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సీఎంగా ఉన్న రేవంత్ రెడ్డి వ్యవహార శైలి సరైనది కాదని తీవ్రంగా హెచ్చరించారు. అనంతరం మున్సిపల్ చైర్మన్, కౌన్సిలర్లు, సర్పంచ్‌లకు సన్మాన కార్యక్రమం నిర్వహించడంతో పాటు మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి జన్మదిన వేడుకలు జరిపారు. ఈ కార్యక్రమంలో పలువురు బీఆర్ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# అజ్ఞాత జీవితంలోనే అమరత్వం పొందిన అలుపెరగని సాయుధ పోరాట అజ్ఞాత వాసి కామ్రేడ్ పైలా వాసుదేవరావు..

## ఆర్.జనార్ధన్, సీపీఐ ఎం.ఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి ...




**ఆలేరు ఏప్రిల్ 11 ప్రభాత సూర్య:** సీపీఐ ఎం.ఎల్ న్యూడెమోక్రసీ కేంద్ర నాయకులు,40 సంవత్సరాలకు పైగా అజ్ఞాత జీవితం గడిపి,చివరివరకూ దీర్ఘకాలిక సాయుధ ప్రజా యుద్ధ పంథాలో ప్రజలను ముఖ్యంగా శ్రీకాకుళం సాయుధ గిరిజన,రైతాంగ పోరాటంలో ఆదివాసి,గిరిజన ప్రజలను భాగస్వాములను చేసి, అడుగడుగున నిత్య నిర్బంధాలను,అనేక ఆటుపోట్లను,శత్రు దాడులను ఎదుర్కొంటూ విప్లవోద్యమం పురోభివృద్ధి కోసం చివరి వరకు పోరాడిన కామ్రేడ్ పైలా వాసుదేవరావు అజ్ఞాత వాసంలోనే అమరత్వం పొందాడని,ఆదర్శ విప్లవ కమ్యూనిస్టుగా చరిత్రలో చిరస్థాయిగా నిలిచాడని సీపీఐ ఎం.ఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఆర్.జనార్ధన్ అన్నారు.శనివారం ఆలేరు సీపీఐ ఎం.ఎల్ న్యూడెమోక్రసీ కార్యాలయంలో కామ్రేడ్ పైలా వాసుదేవరావు 16 వ వర్ధంతి ని ఘనంగా నిర్మించారు.రెండు నిమిషాలు మౌనం పాటించి ఘనంగా నివాళులర్పించి విప్లవ జోహార్లు తెలిపారు. ఈ సందర్భంగా జనార్ధన్ మాట్లాడుతూ కేంద్రంలో బీ జే పీ మోడీ ప్రభుత్వం గడిచిన 12 సంవత్సరాల కాలంలో ప్రజా వ్యతిరేక విధానాలను అనుసరించిందని విమర్శించారు. కరోనా కల్లోల కాలంలో ప్రజల జీవితాలను అస్తవ్యస్తం చేసిన బీ జే పీ రైతులకు ఉపయోగమని చెప్పి 3 రైతు వ్యతిరేక నల్ల చట్టాలను తెచ్చిందని,కార్మికులు పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను రద్దుచేసి 4 లేబర్ కోడ్ లను అమలు చేస్తుందని,వ్యవసాయ రంగాన్ని కార్పొరేట్ శక్తులకు అప్పజెప్పే కుట్రలో భాగంగా విత్తన,విద్యుత్ సవరణ బిల్లులను తెచ్చిందని, ఉపాధి హామీ పథకం పై ఆధారపడి జీవిస్తున్న లక్షలాది మంది కూలీలను దెబ్బతీసే వీబీ జీ రామ్ జీ పథకాన్ని ప్రవేశపెట్టిందని అన్నారు. నేడు డీలిమిటేసన్ పేరుతో జనాభా ప్రాతిపదికన పార్లమెంట్ స్థానాలను పెంచి దక్షనాది రాష్ట్రాలకు తీవ్ర అన్యాయాన్ని తలపెట్టడానికి పూనుకుంటుందని, మెజారిటీ పార్లమెంట్ కైవసం గెలుచుకోవడానికి కుట్రలు చేస్తుందని ఆరోపించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వృద్దులు, వితంతువులు, వికలాంగులకు అదనంగా పెన్షన్ ను పెంచకుండా,కొత్త వారికి పెన్షన్ ఇవ్వకుండా కాలయాపన చేస్తుందని అన్నారు. బోగస్ రేషన్ కార్డుల ఏరివేత పేరుతో అర్హులకు నష్టం కలిగించే ప్రమాదం లేకపోలేదని, ఆసరా పెన్షన్ ఆర్థిక భారాన్ని తగ్గించుకునే ఎత్తుగడలు ప్రభుత్వం వేస్తుందని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో ఏ ఐ కె ఎం ఎస్ జిల్లా అధ్యక్షులు కల్లెపు అడివయ్య, జిల్లా నాయకులు చిర బోయిన కొమురయ్య, ఐ ఎఫ్ టి యు జిల్లా నాయకులు కల్లేపు చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఈసీ విద్యాసాగర్ ఆదర్శ పాఠశాలలో వార్షికోత్సవశీ, తల్లిదండ్రుల సమావేశశీ





**సంస్థాన్ నారాయణపురం, ఏప్రిల్ 11(ప్రభాత సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లాసంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలోని ఈసీ విద్యాసాగర్ ఆదర్శ పాఠశాలలో వార్షికోత్సవం, తల్లిదండ్రుల సమావేశము ఘనంగా నిర్వహించబడింది ఈ కార్యక్రమానికి సంస్థాన్ నారాయణపురం గ్రామ సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి, లీడ్ గ్రూప్ ట్రైనర్ కొండమీది వెంకటరత్నం, అబాకస్ ట్రైనర్ సతీష్, కంప్యూటర్ ఎడ్యుకేషన్ అండ్ ఏ. ఐ .ట్రైనర్ ప్రవీణ్ కుమార్ పాల్గొని విద్యార్థిని విద్యార్థులకు నూతన పద్ధతిలో విద్యావిధానాన్ని ఏ విధంగా బోధించాలి. మారుతున్న విద్యావిధానాల్లో ఎలాంటి మార్పులు తీసుకురావాలో విద్యార్థినీ విద్యార్థుల తల్లిదండ్రులకు వివరించడం జరిగింది. అంతేకాకుండా ఈ పాఠశాల లో చదివిన ఎంతోమంది విద్యార్థిని విద్యార్థులు ఉన్నత స్థితిలో ఉన్నారని పాఠశాల యాజమాన్యానికి కరస్పాండెంట్ కు వక్తలు ప్రత్యేక ధన్యవాదములు తెలియజేశారు ఎంతోమంది విద్యార్థిని విద్యార్థులు తల్లిదండ్రులు ఈ పాఠశాల విద్యపై సంతృప్తిని ప్రదర్శించారు అనంతరం విద్యార్థినీ విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ కట్ల భాస్కరాచారి ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు వనజ ,సుగుణ, లావణ్య, మౌనిక, మాధవి ,సరిత ,స్వప్న, లక్ష్మి, రమాదేవి ,చంద్రిక, సంగీత ,మమత, మానస ,వాసవి, పాఠశాల బృందం పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు



# మహాత్మా జ్యోతిరావు పూలే ఆశయ సాధనకు మనమంతా కృషి చేయాలి

## సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి

**సంస్థాన్ నారాయణపురం, ఏప్రిల్ 11(ప్రభాత సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు బీసీ సంఘం మునుగోడు నియోజకవర్గం అధ్యక్షులు వీరమల్ల కార్తీక్ గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నారాయణపురం సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి హాజరై మహాత్మా జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ అణగారిన వర్గాలకు అండగా నిలిచిన మహానుభావుడు, మహిళా విద్యకు మార్గదర్శకులు మహాత్మా జ్యోతి రావు పూలే ఆయన ఆశయ సాధనకు మనమంతా కృషి చేయాలి అని అన్నారు, ఈ కార్యక్రమంలో సర్పంచులు చిలక రాజు చందన రాజు, గజం అనిత సత్యనారాయణ, సుర్వి చందన రాజు గౌడ్, కోడూరు బీరయ్య, అన్న మల్లేష్, ఉప సర్పంచులు, వెలిజాల శీను, కిరణ్, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు కత్తుల లక్ష్మయ్య, బీసీ సంఘం రాష్ట్ర కార్యదర్శి గణం నరసింహ, బిజెపి నాయకులు సూర్య పెల్లి శివాజీ, సిపిఐ నాయకులు దుబ్బాక భాస్కర్, చిలువేరు అంజయ్య, బీసీ సంఘం నాయకులు బోల్లేపల్లి లక్ష్మణ్ గౌడ్,2వ వార్డ్ మెంబర్ పందుల యాదగిరి గౌడ్, మన ఆలోచన సాధన సమితి రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి ఉప్పల వెంకటేష్, చిలువేరు శంకర్, ఉప్పల ఆంజనేయులు, ఉప్పల నాగరాజు, మానుపాటి సతీష్, బద్దుల మురళి, యాదయ్య, చిలువేరు సైదులు, మొహమ్మద్ అర్షద్, రిపోర్టర్ సింగం కృష్ణ, వివిధ పార్టీల నాయకులు, బీసీ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఆలేరు లో ఘనంగా మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు..



**ఆలేరు ఏప్రిల్ 11 ప్రభాత సూర్య:** ఆలేరు మున్సిపాలిటీ లో స్థానిక బస్టాండ్ సమీపంలో ఉన్న మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహానికి నివాళులర్పించిన ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య. మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజంలో అణగారిన వర్గాలకు విద్య, సమానత్వం, హక్కుల కోసం జీవితాంతం పోరాడిన మహానీయుడు జ్యోతిరావు పూలే గారి సేవలు దేశానికి అమూల్యమని అని పేర్కొన్నారు. ఆయన చూపిన మార్గం సామాజిక న్యాయం కోసం కృషి చేసే ప్రతి ఒక్కరికీ ఆదర్శమని అన్నారు.పూలే గారి ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని సమానత్వ సమాజ నిర్మాణానికి అందరూ కలిసికట్టుగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బీజాన బాలమణి భాస్కర్, జిల్లా కాంగ్రెస్ మహిళ అధ్యక్షురాలు నీలం పద్మ, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు ఎంఏ ఎజాజ్, మండల అధ్యక్షుడు కొండరాజు వేంకటేశ్వర రాజు కౌన్సిలర్లు మల్లెల సరిత శ్రీకాంత్, జెట్ట నిరజ సిద్ధులు, నాయకులు గంధమల్ల అశోక్, ఎమ్మెస్ విజయకుమార్,ప్రకట్టెగుమ్ముల సాగర్ రెడ్డి, నీలం వెంకటస్వామి, చింతకింది మురళి, ఇల్లందుల మల్లేష్, చింతలపాణి శ్రీనివాస్ రెడ్డి, ముదికొండ శ్రీకాంత్ దూడల రాజేందర్ గౌడ్,ఆలేటి అనిల్, బరిగె శ్రీనివాస్, అందే భరత్, పిట్టలపరంజ్యోతి మరియు కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నాగవారిగూడెం శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి గుడిలో అన్నదానం కార్యక్రమం

**సంస్థాన్ నారాయణపురం, ఏప్రిల్ 11(ప్రభాత సూర్య ):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండలం అల్లందేవిచెరువు గ్రామపంచాయతీ పరిధిలోని నాగవారిగూడెంలో 50 సంవత్సరాల కింద శ్రీ ప్రసన్నాంజనేయ గుడి నిర్మాణం చేయడం జరిగింది. గ్రామంలో నూతన గుడిని నిర్మాణం చేసి, శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి ఆశీస్సులతో, నూతన గుడికి శ్రీకారం చేశారు. ఈ సందర్భంగా గ్రామ ఉప సర్పంచ్ కవిత స్వామి యాదవ్ మాట్లాడుతూ, గుడి పూర్తి అయింది, ఊరిలో గ్రామ ప్రజలు అందరూ సుఖసంతోషాలతో, ఉండాలని ప్రత్యేక పూజలు చేయడం జరిగింది.అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి స్వచ్ఛందంగా ముందుకు వచ్చి, అన్నదాన కార్యక్రమం చేయిస్తానని ముఖ్యర్ల జంగయ్య - జయశ్రీ కుటుంబ సభ్యులు, అన్నదానం చేయించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని గ్రామ ప్రజలు విజయవంతం చేశారు.గ్రామ ప్రజలకు, భగవంతుడు ఆశీస్సులు ఉండాలని కోరుకున్నారు.





# రాజ్యసభ సభ్యుడు వేం నరేందర్ రెడ్డి కి అభినందనల వెల్లువ...

**శేరిలింగంపల్లి ప్రభాత సూర్య :** తెలంగాణ రాష్ట్రంకి చెందిన రెండు రాజ్యసభ స్థానాలు ఖాళీ అయిన నేపథ్యంలో ఒకటి కాంగ్రెస్ పార్టీ అధిష్టానం మనుసింగ్ ని ఎంపిక చేయగా మరో స్థానం కోసం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తీవ్ర స్థాయిలో ప్రయత్నాలు చేశారన్న విషయం తెలిసిందే. ఈ క్రమంలో పార్టీ అనేక కీలక అంశాలను దృష్టిలో పెట్టుకుని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి అత్యంత సన్నిహితుడు ప్రజా ప్రభుత్వ సలహాదారుడి గా బాధ్యతలు నిర్వహిస్తున్న వేం నరేందర్ రెడ్డి ని ఎంపిక చేసిన సందర్భంగా ఆయన తనకు పార్టీలో అత్యంత సన్నిహితులైన పార్టీ ముఖ్య నేతలతో అభినందన సమావేశం ఏర్పాటు చేశారు. ఎం.పి వేం నరేందర్ రెడ్డి ఆహ్వానం మేరకు ఈ కార్యక్రమానికి శేరి లింగంపల్లి నియోజకవర్గం సీనియర్ నాయకులు అనిల్ కుమార్ యాదవ్ తో కలిసి టీపీసీసీ కార్యదర్శి సామల్ కార్తిక్ పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ గతంలో తెలంగాణ ప్రాంతంలో దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వై ఎస్ రాజశేఖరరెడ్డి పాలనను గుర్తు చేసుకున్నారు. నగర ప్రజల కోసం అనేక అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేస్తున్నామని తెలిపారు అందులో భాగంగా శేరిలింగంపల్లి నియోజకవర్గంలో ఐఐఐటీ జంక్షన్ వద్ద నిర్మిస్తున్నా అండర్ గ్రౌండ్ మరియు ఫ్లై ఓవర్ బ్రిడ్జి వల్ల ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా ఉండేందుకు పనులు వేగవంతం చేస్తామని తెలిపారు.రాష్ట్ర అభివృద్ధి కోసం దేశ రాజధాని ఢిల్లీ లో మరియు పెద్దల సభలో వేం నరేందర్ రెడ్డి కీలకంగా మారుతారన్న అభిప్రాయం బలంగా వ్యక్తం చేశారు.

# అంగన్వాడి కేంద్రంలో పిల్లలకు అన్న ప్రసన్న చేసిన సర్పంచ్ రజిత- రమణాకర్



**పెగడపల్లి ఏప్రిల్ 11 ( ప్రభాత సూర్య):** పెగడపల్లి మండలం నామాపూర్ అంగన్వాడి- 3 లో పిల్లలకు సర్పంచ్ రజితబి రమణాకర్ అన్న ప్రసన్న చేసినారు ఈ కార్యక్రమంలో ఏడో వాడు సభ్యురాలు లెంకల రజిత- గంగరాజు, అంగన్వాడి టీచర్ చాడ దేవేంద్ర మణి,అంగన్వాడీ ఆయా, ఆశా వర్కర్, పిల్లలు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు

# హాఫీజ్‌పేట్ పరిధిలో హాఫీజ్ పేట్ హిందూ సమ్మేళనం...





**శేరిలింగంపల్లి ప్రభాత సూర్య :** నూతన కమిటీని ఆర్ఎస్ఎస్ ప్రముఖ డాక్టర్ భూషణ్ జి ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కమిటీకి అధ్యక్షుడిగా ఎం.ఆచార్య గౌరవాధ్యక్షులుగా నరహరి పటేల్ , కార్యదర్శిగా బోయిని మహేశ్ యాదవ్ నియమితులయ్యారు. సలహాదారుడుగా బాలింగ్ యాదగిరి గౌడ్ అలాగే సహాయ కార్యదర్శులుగా మనోజ్ యాదవ్, నవీన్ , ఉపాధ్యక్షులుగా సాయి, కంకమామిడి వెంకటేశ్వర్ గౌడ్, వాసు, నరేందర్ గౌడ్ , కోశాధికారిగా కుమ్మరి శ్రీశైలం , సహ కోశాధికారిగా మన్నె వెంకటేష్ నియమించబడ్డారు. మహిళా సమితి బాధ్యతలను సురేఖ స్వీకరించగా, క్రీడా విభాగానికి వినోద్ , కుమ్మరి జితేందర్ కార్యవర్గ సభ్యులుగా గౌతమ్ గౌడ్, రామకృష్ణ పటేల్, నిమ్మల శేఖర్ గౌడ్, ధాత్రినాథ్ గౌడ్, బోయిని వెంకటేష్ యాదవ్, బోయిని కృష్ణ యాదవ్, కుమ్మరి వెంకటేష్,దేవి, మల్లికార్జున్ గౌడ్, అశోక్ నాయి, రవి ముదిరాజ్, విజయ్, కృష్ణ, ప్రవీణ్ ముదిరాజ్, ఆంజనేయులు చౌదరి, నరేష్, రాజా తదితరులను ఎన్నుకోవడం జరిగింది ఈ నూతన కమిటీ ఆధ్వర్యంలో రాబోయే మే 2వ తేదీ సాయంత్రం 5 గంటలకు నిర్వహించబడనున్న హిందూ సమ్మేళన కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి విస్తృతంగా ఏర్పాట్లు చేపడుతున్నారు. ఈ కార్యక్రమానికి హాఫీజ్‌పేట్ ప్రాంతంలోని హిందువులందరూ పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కమిటీ సభ్యులు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసే దిశగా కమిటీ సభ్యులు సమన్వయంతో ముందుకు సాగనున్నారు అని తెలియ పరచడం జరిగింది.

# విద్యార్థులు చిత్రకళలో సృజనాత్మకతను పెంపొందించుకోవాలి

- తూప్రాన్ పేట బాలుర ఎంజేపీటీ లో ఆర్ట్ అండ్ బుక్స్ ఎగ్జిబిషన్
- ఘనంగా మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు...
- చిత్రకళలు ఆత్మవిశ్వాసాన్ని పెంచుతాయి...
- విద్యార్థుల సమగ్ర వికాసానికి చిత్రకళలు అవసరం....
- హైదరాబాద్ ఆర్ సి ఓ ఎం గౌతమ్ కుమార్ రెడ్డి
- ఏ జీవో పి వెంకట్ రెడ్డి, తెలుగు యూనివర్సిటీ అసిస్టెంట్ ప్రొఫెసర్ బి వి ఆర్ చారి
- ఎంజేపీటీ పాఠశాల, కళాశాల ప్రిన్సిపాల్ బి శిరీష రెడ్డి





**చౌటుప్పల్, ఏప్రిల్ 11, ప్రభాత సూర్య :** చిత్రకళ విద్యార్థులలోని సృజనాత్మకతను, జ్ఞానాత్మక నైపుణ్యాలను పెంపొందిస్తుందని, ఇది విద్యార్థుల సమగ్ర వికాసానికి అవసరమని హైదరాబాద్ ఆర్ సి ఓ ఎం గౌతమ్ కుమార్ రెడ్డి అన్నారు. చౌటుప్పల్ మండలం, తూప్రాన్ పేట గ్రామ పరిధిలోని నేతాజీ ఇంజనీరింగ్ కళాశాలలో మహాత్మ జ్యోతిబాపూలే బాలుర చార్మినార్, ముషీరాబాద్ పాఠశాల, కళాశాలలో పాఠశాల,కళాశాల ప్రిన్సిపల్ బి శిరీష రెడ్డి ఆధ్వర్యంలో శనివారం ఆర్ట్ అండ్ బుక్ ఎగ్జిబిషన్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏ జీవో పి వెంకట్ రెడ్డి, ఆర్ సి ఓ ఎం గౌతమ్ కుమార్ రెడ్డి, పొట్టి శ్రీరాములు యూనివర్సిటీ ఆర్ట్ అండ్ కల్చర్ అసిస్టెంట్ ప్రొఫెసర్ బి.వి.ఆర్ చారి, పోచంపల్లి ఎస్సై కే లైలా లు పాల్గొని ప్రిన్సిపల్ బి.శిరీష రెడ్డితో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ముందుగా శనివారం మహాత్మ జ్యోతిరావు పూలే జయంతిని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.విద్యార్థులు తమ రూపొందించిన పెయింటింగ్స్, క్రాఫ్ట్, వివిధ రకాల పుస్తకాలను ప్రదర్శించారు.విద్యార్థులు ప్రదర్శించిన చిత్రలేఖనాలు, త్రీడీ క్రాఫ్ట్ వస్తువులు, పుస్తకాలు వంటి పలు చిత్రకళ నైపుణ్యాలను అతిథులు తిలకించారు. ఈ సందర్భంగా హైదరాబాద్ ఆర్సిఓ ఎం గౌతమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ... ఇలాంటి ప్రదర్శనలు పాఠశాలల్లో ఏర్పాటు చేయడం వలన పిల్లల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంచి, పుస్తక ప్రపంచాన్ని వారికి పరిచయం చేస్తాయని,అలాగే కళాత్మక నైపుణ్యాలను మెరుగుపరుస్తాయని అన్నారు. పుస్తక ప్రదర్శన ద్వారా విద్యార్థులలో చదవాలనే ఆసక్తిని పెంచుతాయన్నారు. మహనీయుల జీవిత చరిత్రలను స్ఫూర్తిగా తీసుకొని విద్యార్థుల ఎదగాలన్నారు. ముఖ్యంగా విద్యార్థులు రామాయణ, మహాభారతాలను చిత్ర రూపంలో ప్రదర్శించడం అద్భుతంగా ఉందని కొనియాడారు. పుస్తక పఠన, చిత్రకళాభిరుచి పట్ల విద్యార్థులు ఆసక్తిని పెంచుకోవాలన్నారు. మహాత్మ జ్యోతిరావు పూలే సమాజానికి చేసిన సేవను విద్యార్థులకు తెలిపారు. పాఠశాల విద్యార్థులతో పాటు తల్లిదండ్రులు కూడా చిత్రకళను సందర్శించేలా ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు.

**విద్యార్థులు నిరంతర సాధన ద్వారా నైపుణ్యాలను మెరుగుపరుచుకోవాలి: అసిస్టెంట్ ప్రొఫెసర్ బి వి ఆర్ చారి**

విద్యార్థులు చిత్రకళ, పెయింటింగ్ ద్వారా వారిలోని సృజనాత్మకతను పెంపొందించుకోవాలన్నారు. చిత్రలేఖనం,శిల్పకళా వంటి వివిధ కళారూపాల ద్వారా విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను, ఆలోచన శక్తిని పెంపొందించే విధంగా ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. ఈ సృజనాత్మక నైపుణ్యాలు వారిలో ఆత్మవిశ్వాసాన్ని, భావోద్వేగ నియంత్రణను, సమస్యలను పరిష్కరించే సామర్థ్యాన్ని పెంచుతాయన్నారు. విద్యార్థులు ప్రతిరోజూ కొత్త చిత్రాలను గీయటం, నమూనాలను తయారు చేయడం ద్వారా తమ నైపుణ్యాలను మెరుగుపరుచుకోవాలని తెలుగు యూనివర్సిటీ అసిస్టెంట్ ప్రొఫెసర్ బి వి ఆర్ చారి విద్యార్థులకు సూచించారు. అనంతరం ఏ జీవో పి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ...పరిసరాలను గమనించి, ప్రకృతి దృశ్యాలను వస్తువులను పరిశీలించి వాటిని చిత్రకళా రూపంలో ప్రదర్శించడం ద్వారా విద్యార్థుల సృజనాత్మక పెరుగుతుందని తెలిపారు. విద్యార్థులు చిత్రకళల్లో తమ సృజనాత్మకతను పెంపొందించుకోవడానికి అనేక మార్గాలు ఉన్నాయని వాటిని అందిపుచ్చుకొని వారికి నచ్చిన రంగంలో గొప్పగా రాణించాలని తెలిపారు. అనంతరం పాఠశాల, కళాశాల ప్రిన్సిపాల్ బి శిరీష రెడ్డి మాట్లాడుతూ... పాఠశాలలో ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం విద్యార్థుల సృజనాత్మకతను,పఠనాసక్తిని పెంపొందించటానికి అద్భుతమైన వేదికని తెలిపారు. చిత్రకళ ద్వారా విద్యార్థులతో తమ ఆలోచనలను, భావాలను రంగులు రూపాల ద్వారా పంచుకోవడం ఆనందంగా ఉందన్నారు.విద్యార్థులకు వారి చేతుల మీదుగా బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల, ఉపాధ్యాయులు, విద్యార్థులు సిబ్బంది పాల్గొన్నారు.

# అర్ధాకలితో అన్నదాత అప్పుల పాలు

## అన్నదాతపై పాలకుల ముప్పేట దాడి

## ఎఐకెఎస్ ఆవిర్భావ దినోత్సవంలో మాజీ ఎమ్మెల్యే జూలకంటి



**మిర్యాలగూడ, ఏప్రిల్ 11:-( ప్రభాత సూర్య:** దేశ ప్రజలకు అన్నం పెట్టే రైతన్న జీవితంపై పాలకుల విధానాల కారణంగా ముప్పేట దాడి జరుగుతుందని, ఆరు గాలాలు కష్టించే అన్నదాత అప్పుల పాలవుతున్నాడని, అర్ధాకలితో అలమటిస్తున్నాడని రైతు సంఘం జాతీయ ఉపాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం నాడు స్థానిక రైతు సంఘం కార్యాలయంలో అఖిల భారత కిసాన్ సభ ఆవిర్భవించి 90 సంవత్సరాలు అయిన సందర్భంగా ఆ సంఘం జెండాను ఎగరవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వామినాథన్ కమిషన్ సిఫారసులు నేటికీ అమలు కాలేదన్నారు. పాలకులు అనుసరిస్తున్న రైతు వ్యతిరేక విధానాల వలన దేశవ్యాప్తంగా 4లక్షల మంది ఆత్మహత్య చేసుకున్నారని రాష్ట్రంలో అనేక మంది ఆత్మహత్య చేసుకోవడం జరిగిందన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం రైతులు చేస్తున్న విన్నతులను పక్కనపెట్టి కార్పొరేట్ శక్తుల దోపిడీకి గురవుతున్నారన్నారు.కిసాన్ సభ కేవలం ఒక సంఘం కాదని అది శతాబ్దాల అణచివేతకు వ్యతిరేకంగా వచ్చిన ఒక విస్ఫోటనమన్నారు.తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం, నిజాం నవాబు, రజాకార్లకు వ్యతిరేకంగా తెలంగాణ రైతులు వీరోచితపోరాటమన్నారు. 90ఏళ్ల క్రితం ప్రారంభమైన కిసాన్ సభ ప్రయాణం నేటికీ పదును తగ్గకుండా సాగుతోందని నాడు బ్రిటిష్ వారితో, నేడు కార్పొరేట్ శక్తులతో పోరాడుతూ అన్నదాత ఆత్మగౌరవాన్ని కాపాడుతోందన్నారు. రైతు బాగుంటేనే దేశం బాగుంటుందనే నినాదం కేవలం మాటలకే పరిమితం కాకుండా, చేతల్లో చూపించిన ఏకైక సంస్థ కిసాన్ సభ అన్నారు. రాబోయే కాలంలో పీడిత రైతాంగం వైపు నిలబడి, సామాజిక న్యాయం కోసం పోరాడటమే తక్షణ కర్తవ్యమన్నారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు మల్లేష్, గౌతంరెడ్డి, పరశురాములు, వెంకటయ్య, దేవయ్య, సత్యనారాయణరావు, ఏసుబాబు, లక్ష్మీనారాయణ, రైతు సంఘం నాయకుడు వెంకటేశ్వర్లు, మంగారెడ్డి, గోవిందరెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.



# విద్యుత్ షాక్‌తో మహిళ మృతి

**మిర్యాలగూడ ఏప్రిల్ 11:-( ప్రభాత సూర్య)** మిర్యాలగూడ మండలంలోని తక్కెళ్ళపాడు గ్రామానికి చెందిన ఎదురుగట్ల శంకరమ్మ (35) శనివారం విద్యుత్ షాక్ తో మరణించారు. మృతురాలి భర్త మల్సూర్ తెలిపిన వివరాలకు మేరకు తమ సొంత పొలంలో శనివారం వరికోత మిషన్ తో వరిచేలు కోయిస్తుండగా, విద్యుత్ స్తంభం నుండి మోటారుకు సరఫరా అవుతున్న సర్వీస్ వైర్ అడ్డుగా ఉండటంతో వెదురు కర్రతో పైకి లేపి పట్టుకొనగా ప్రమాదవశాత్తు సర్వీస్ వైర్ ఆమెపై జారి పడటంతో విద్యుత్ షాక్ కు గురైందన్నారు. చికిత్స నిమిత్తం మిర్యాలగూడ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలో చనిపోయినట్లు తెలిపాడు. మృతురాలికి 11ఏళ్ల కుమారుడు చరణ్ ఉన్నాడు. ఈ సంఘటనపై రూరల్ పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ ఎం.లక్ష్మయ్య తెలిపారు.



# జ్యోతిరావు పూలే గొప్ప సంస్కర్త:మాజీ ఎమ్మెల్యే రంగారెడ్డి

**మిర్యాలగూడ ఏప్రిల్ 11:-( ప్రభాత సూర్య):** దశాబ్దన్నర క్రితం జన్మించిన మహాత్మ జ్యోతిరావు పూలే గొప్ప సంస్కర్తయని, మనుధర్మశాస్త్రాన్ని వ్యతిరేకించిన మహనీయుడని మాజీ ఎమ్మెల్యే, సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి అన్నారు. శనివారం నాడు స్థానిక సాగర్ రోడ్ లోని అయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి మాట్లాడుతూ దేశ సాంస్కృతిక పునరుజ్జీవన పతాకగా పేరుగాంచిన ఆ మహనీయుడు జన్మించి 200యేళ్లు కావస్తున్నా ఆయన జీవితం, అంతకు ముందు ఆయన ఉనికిని కాలరాసే ప్రయత్నాలు సాగినవని, మూఢాచారాలు, మనువాద భావజాలాన్నీ తమ స్వార్ధ ప్రయోజనాల కోసం వాడుకున్న ఆధిపత్య శక్తులు తమకు వ్యతిరేకంగా ప్రజల్లో ప్రచారం చేసిన చరిత్రను కనుమరుగు చేసే కుట్రలు చేశాయన్నారు. సమసమాజం కోసం ఉద్యమించిన పూలే ప్రస్తావన నేటికీ పాఠ్యాంశాలలో చోటు దక్కించుకోలేదని వాపోయారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు మల్లేష్ వెంకటేశ్వర్లు డాక్టర్ గౌతంరెడ్డి, మంగారెడ్డి పరశురాములు లక్ష్మీనారాయణ మల్లయ్య ఏసుబాబు పాల్గొన్నారు.



## బిసి ప్రజాప్రతినిధులను సన్మానించిన బిసి జెపిసి, ఎమ్మెల్యే బిఎల్ఆర్

**మిర్యాలగూడ, ఏప్రిల్ 11:- (ప్రభాత సూర్య):** మిర్యాలగూడ పట్టణం జ్యోతిరావు పూలే భవనంలో మిర్యాలగూడ బీసీ జేఏసీ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన మహాత్మ జ్యోతిరావు పూలే 199వ జయంతి వేడుకల్లో మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం బీసీ జేఏసీ ఆధ్వర్యంలో బీసీ ప్రజా ప్రతినిధులను సన్మానించారు. కార్యక్రమంలో బీసీ కుల సంఘాల నాయకులు, బీసీ జేఏసీ నాయకులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఘనంగా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు



**వేములపల్లి 11 ఏప్రిల్ ప్రభాత సూర్య న్యూస్:** మహాత్మ జ్యోతిరావు పూలే 199వ జయంతి సందర్భంగా శనివారం లక్ష్మీదేవి గూడెం గ్రామపంచాయతీ కార్యాలయంలో, మహాత్మ జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ ఎలికట్టి భరత్ మాట్లాడుతూ జ్యోతిరావు పూలే, భారతీయ సామాజిక కార్యకర్త, రచయిత తత్వవేత్త, మరియు భారత దేశంలో కుల వ్యవస్థ వ్యతిరేక ఉద్యమంలో కీలక పాత్ర పోషించారని. వెనకబడిన వర్గాల అభ్యున్నతికి మహిళా విద్య సామాజిక సమానత్వం కోసం ఆయన చేసిన కృషిని స్మరించుకుంటూ ఆయన ఆశయాలను కొనసాగించాలని ఈ సందర్భంగా పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ గంట స్వాతి, వార్డు మెంబర్లు సందినేని శ్రీనివాసరావు, చెన్నబోయిన సతీష్, పేరపాక లకుడు, నాయకులు సబ్బులింగారెడ్డి ,గంట నరసయ్య ,కంకణాల సైదిరెడ్డి, పేరాల మధు ,లింగయ్య చారి తదితరులు పాల్గొన్నారు.


## ఘనంగా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు



**పెబ్బేరు. ఏప్రిల్ 11 ప్రభాత సూర్య :** సమాజంలో సామాజిక రుగ్మతల రూపుమాపడంతో పాటు విద్యాభివృద్ధి కోసం కృషి చేసిన మహాత్మ జ్యోతిరావు పూలే గొప్ప సంఘ సంస్కర్తగా నిలిచారని జ్యోతి రావు పూలే యువజన సంఘం, మత్స్యకార సంఘం నాయకులు అన్నారు. శనివారం మత్స్యకార సంఘం ఆధ్వర్యంలో పెబ్బేరు పట్టణంలో మహాత్మ జ్యోతి రావు పూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సంఘం నాయకులు పలువురు మాట్లాడుతూ... భారతదేశంలో సామాజిక సంస్కరణలు, విద్యా అభివృద్ధి మరియు సమానత్వం కోసం తన జీవితాన్ని అంకితం చేసిన మహాత్మా జ్యోతిరావు ఫూలే ఒక గొప్ప సంఘ సంస్కర్తగా గుర్తింపు పొందారని కొనియాడారు. కార్యక్రమంలో మత్స్యకార సహకార సంఘం సభ్యులు చింతకాయల కురుమూర్తి,గోల్డ్ బాలస్వామి, సహదేవుడు,చింతకాయల మహేష్,ఎస్. శ్రీనివాసులు, బీముడు,తిరుపతయ్య,సాయన్న,శివ, మరియు జ్యోతిరావు పూలే యువజన సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## టిపిసిసి ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్ ను మర్యాదపూర్వకంగా కలిసిన చింతలపాణి శ్రీనివాస్ రెడ్డి ..

**ఆలేరు ఏప్రిల్ 11 ప్రభాత సూర్య:** టిపిసిసి ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్ ను మర్యాదపూర్వకంగా కలిసిన ఆలేరు కాంగ్రెస్ సీనియర్ నాయకులు మాజీ కౌన్సిలర్ చింతలఫణి సునీత శ్రీనివాస్ రెడ్డి మరియు పిఎసిఎస్ మాజీ డైరెక్టర్ కట్టెగుమ్ముల సాగర్ రెడ్డి. భువనగిరి మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ప్రమోద్ కుమార్, భువనగిరి మైనార్టీ ప్రెసిడెంట్ హతార్ తదితరులు పాల్గొన్నారు.




# డెత్ సర్టిఫికెట్ ఇవ్వను దిక్కున చోట చెప్పుకోండి

### గుడిమల్కాపురం పంచాయతీ సెక్రటరీ నిర్వాకం..ఎంపీడీవోకు ఫిర్యాదు చేసిన కుటుంబ సభ్యులు

### నా మీదే ఎంపిడిఓకు ఫిర్యాదు చేస్తారా అని తిరిగి బాధితుల మీదే పోలిస్టేషన్లో కేసు పెట్టిన పంచాయతీ సెక్రెటరీ

**సంస్థాన్ నారాయణపురం, ఏప్రిల్ 11(ప్రభాత సూర్య):** మా అమ్మ చనిపోయి సంవత్సరమవుతుంది డెత్ సర్టిఫికెట్ మంజూరు చేయమని పంచాయతీ సెక్రెటరీ ఎన్నిసార్లు విన్నవించుకున్న పట్టించుకోవడంలేదని మా పట్ల దురుసుగా వ్యవహరిస్తున్నారని కుటుంబ సభ్యులు ఎంపీడీవో ప్రమోద్ కుమార్ కు ఫిర్యాదు చేసిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. మండలంలోని గుడిమల్కాపురం గ్రామానికి చెందిన వృద్ధురాలు బుక్కమ్మ సంవత్సరం క్రితం అనారోగ్యంతో మృతి చెందింది. కుటుంబ సభ్యులు డెత్ సర్టిఫికెట్ కావాలని పంచాయతీ సెక్రెటరీ బ్రహ్మచారికి పలుమార్లు విజ్ఞప్తి చేశారు. ఆఫీసు చుట్టూ తిరిగి కాళ్లు అరిగిపోతున్నాయి డెత్ సర్టిఫికెట్ ఎందుకు ఇవ్వడం లేదు పంచాయతీ సెక్రెటరీని ప్రశ్నించారు. నన్నే మీరు ప్రశ్నిస్తారా అని ఆగ్రహించిన పంచాయతీ కార్యదర్శి కుటుంబ సభ్యులను తీవ్ర దుర్భాషలాడుతూ ఇష్టం వచ్చినట్టు మాట్లాడుతూ డెత్ సర్టిఫికెట్ ఇవ్వను మీ దిక్కున చోట చెప్పుకోమని పంపించి వేశాడు. దీంతో కుటుంబ సభ్యులు ఈనెల 7వ తేదీన ఎంపీడీవో ప్రమోద్ కుమార్ కు ఫిర్యాదు చేశారు. విషయం తెలుసుకున్న పంచాయతీ కార్యదర్శి నా మీదే ఎంపీడీవోకు ఫిర్యాదు చేస్తారా అని ఆగ్రహించి ఈనెల 8వ తేదీన ఫిర్యాదు చేసిన వారిపై పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేశారు. డెత్ సర్టిఫికెట్ ఇవ్వమన్నందుకు పోలీస్ స్టేషన్లో కేసు పెట్టడం ఎంతవరకు సమంజసం అని కుటుంబ సభ్యులు వాపోతున్నారు. ఉన్నతాధికారులు పట్టించుకొని మా అమ్మ డెత్ సర్టిఫికేట్ ఇప్పించాలని అదేవిధంగా మా మీద అక్రమంగా నమోదు చేసిన కేసును తీసివేయాలని కుటుంబ సభ్యులు కోరుతున్నారు.



# మహాత్మ జ్యోతిరావు పూలే ఆశయాలు సదా ఆచరణీయం..

### పూలేకు ఘన నివాళులు అర్పించిన ఎమ్మెల్యే జిఎంఆర్






**పటాన్చెరు, ఏప్రిల్ 11,ప్రభాత సూర్య :** పటాన్చెరు లో మహాత్మ జ్యోతిరావు పూలే గొప్ప సంఘ సంస్కర్తని, ఆయన యొక్క ఆలోచనలు, ఆశయాలను ప్రతి ఒక్కరు కొనసాగించాల్సిన అవసరం ఎంతైనా ఉందని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. మహాత్మ జ్యోతిరావు పూలే 199వ జయంతిని పురస్కరించుకుని పటాన్చెరు పట్టణంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పూలే చిత్ర పటానికి ఎమ్మెల్యే జిఎంఆర్ పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ.. సమాజంలో అట్టడుగు వర్గాల వారిని చైతన్య పరచడంలో పాటు వెనుకబడిన వర్గాల బాలికల కోసం పాఠశాలను ఏర్పాటు చేసి విద్యను ప్రోత్సహించిన మహోన్నత వ్యక్తి పూలే అని కొనియాడారు. మహనీయుల స్ఫూర్తిని భవిష్యత్ తరాలకు అందించాలన్న సమున్నత లక్ష్యంతో నియోజకవర్గ వ్యాప్తంగా మహనీయుల విగ్రహాలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ శివానందం, మాజీ ఎంపీపీ యాదగిరి యాదవ్, మాజీ కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, సీనియర్ నాయకులు రుద్రారం శంకర్, వెంకటేష్, శ్రీరాములు, చంద్రశేఖర్, వివిధ దళిత సంఘాల ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# తెలంగాణ ప్రభుత్వం ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకం ఎత్తివేతకు కుట్ర

### ఎబివిపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పి శివకుమార్




**పెబ్బేరు ఏప్రిల్ 11ప్రభాత సూర్య:** పేద, బడుగు బలహీన వర్గాల విద్యార్థులకు ఉన్నత విద్యను అందించేందుకు అమలులో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకంను ఎత్తివేయడానికి రాష్ట్ర ప్రభుత్వం కుట్ర పన్నుతున్నదని, దీనిని అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఎబివిపి) తీవ్రంగా ఖండిస్తున్నట్లు రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పి శివకుమార్ తెలిపారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలపై ప్రైవేట్ కళాశాలల యాజమాన్యాలు గౌరవ హైకోర్టును ఆశ్రయించగా, ఈ అంశంపై ప్రభుత్వం కౌంటర్ దాఖలు చేయాలని కోర్టు పలుమార్లు ఆదేశించినప్పటికీ ప్రభుత్వం స్పందించకపోవడం వల్లే విద్యార్థుల నుండే ఫీజులు వసూలు చేసుకోవచ్చని హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసినట్లు ఆయన పేర్కొన్నారు. ఇది ఉద్దేశపూర్వకంగా తీసుకున్న చర్యగా, పథకాన్ని నిర్వీర్యం చేయడంలో భాగమని విమర్శించారు. ఈ పథకం ద్వారా లక్షలాది పేద విద్యార్థులు ఇంజనీరింగ్, మెడిసిన్, ఫార్మసీ, లా వంటి కోర్సులు పూర్తి చేసి దేశ విదేశాల్లో స్థిరపడుతున్నారని, వారి కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పిస్తున్నారని తెలిపారు. ప్రస్తుతం ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా పేద విద్యార్థులకు ఉన్నత విద్య దూరమవుతున్న పరిస్థితి నెలకొన్నదని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యపై పెట్టుబడి రాష్ట్ర, దేశ అభివృద్ధికి అవసరమైన మానవ వనరుల సృష్టి కోసం ఉపయోగపడుతుందని, దీనిని ఉచిత పథకంగా చూడకూడదని అన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలకు విరుద్ధంగా ప్రస్తుత ప్రభుత్వం వ్యవహరిస్తోందని, పేద విద్యార్థుల జీవితాలతో ఆడుకుంటోందని మండిపడ్డారు. ప్రభుత్వం వెంటనే బకాయిలు విడుదల చేసి, ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకాన్ని బలోపేతం చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఎబివిపి ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ సందర్భంగా తల్లిదండ్రులు, విద్యార్థులు మరియు సమాజం మొత్తం ఈ విద్యా వ్యతిరేక విధానాలపై స్పందించి,జరగబోయే ఉద్యమాలకు మద్దతు ఇవ్వాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నగర కార్యదర్శి ఇటిక్యాల శివ ఓంకార్ తదితరులు పాల్గొన్నారు.

# సిపిఐ ఎంఎల్ ఎన్ డి ఆర్ ఆధ్వర్యంలో కామ్రేడ్ పైలా వాసుధేవరావుకి ఘననివాళి....

ఆలేరు ఏప్రిల్ 11 ప్రభాత సూర్య: ఆలేరు మున్సిపాలిటీ పరిధిలో సిపిఐ ఎంఎల్ పార్టీ కార్యాలయంలో కామ్రేడ్ పైలా వాసుధేవరావ్ 16వ వర్ధంతి పార్టీ ఆలేరు సబ్ డివిజన్ కార్యదర్శి రాములు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఏఐకేఎంఎస్ జిల్లా కోశాధికారి కే. చంద్రయ్య కామ్రేడ్ పైలా వాసుదేవరావు చిత్రపటానికి పూలమాలలు వేసి,రెండు నిమిషాలు మౌనం పాటించి ఘనంగా నివాళు లర్పించారు. ఈ వర్ధంతిని ఉద్దేశించి ఏఐకేఎంఎస్ జిల్లా కార్యదర్శి వి. బాల మల్లేష్ మాట్లాడుతూ శ్రీకాకుళం గిరిజన రైతాంగ పోరాట యోధుడు 78 ఏళ్ల వయసులో 42 ఏళ్ళు అజ్ఞాత జీవితం గడిపి అమరుడయ్యాడని తెలిపారు,ప్రభుత్వ సర్వేయర్ గా, ప్రభుత్వ ఉపాధ్యాయుడిగా ఉద్యోగం చేస్తున్న క్రమంలో కూలీ నాలి పేదలు పడుతున్న కష్టాలను తీర్చడానికి దున్నేవానికి భూమి దక్కాలని రైతంగా పోరాటానికి నాయకత్వం వహించారని అన్నారు. ఈ దేశంలో దున్నేవానికి భూమి దక్కిన రోజే కామ్రేడ్ పైలా వాసుదేవరావుకు అర్పించి నివాళి నిజమైన నివాళి అని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు రాష్ట్ర నాయకులు పి. అంజయ్య, పిఓడబ్ల్యూ రాష్ట్ర కన్వీనర్ పి. వరలక్ష్మి,పిడిఎస్ యూ రాష్ట్ర అధ్యక్షులు పి. రవి,ఏఐకేఎంఎస్ మండల అధ్యక్షులు కే. రాజయ్య, కోశాధికారి బీ. మల్లయ్య,పి వై ఎల్ రాష్ట్ర నాయకులు పి. నాగరాజు, పిఓడబ్ల్యు జిల్లా సహాయ కార్యదర్శి పి. సరిత, పిడిఎస్యు జిల్లా ఉపాధ్యక్షులు టీ శ్రవణ్,పార్టీ,ప్రజా సంఘాలు నాయకులు పి. సాయిలు,జె. అంజయ్య,పి. నాగరాజు,పి. సునీల్, కే. సునీత,పి. జయమ్మ,ఏ. చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.



# చదువు తక్కువ ఫ్యాషన్ ఎక్కువ....

## విద్యార్థులను గాడిలో పెట్టలేక తలలు పట్టుకుంటున్న ఉపాధ్యాయులు...

**ఆలేరు ఏప్రిల్ 11 ప్రభాత సూర్య:** ఒకప్పుడు చదువుకోకముందు కాకరకాయ చదువుకున్న తర్వాత కీకరకాయ అనే సామెత అచ్చు గుద్దినట్లుగా నేటితరం విద్యార్థులకు సరిపోతుంది. విద్యార్థులలో హావాభావనలో వేషధారణ లో పెనుమార్పులు వస్తున్నాయి. ఫలితంగా చదువు తక్కువ ఫ్యాషన్ ఎక్కువ అయిపోయింది. ఒకప్పుడు బడికి వెళ్లే విద్యార్థి ఉదయాన్నే లేచి హోంవర్క్ ఉంటే పూర్తి చేసి స్నానం చేసి స్కూల్ డ్రెస్ వేసుకొని తలను చక్కగా దువ్వుకొని సమయానికి బడికి వెళ్లి ఉపాధ్యాయులను గౌరవిస్తూ విద్యాబుద్ధులు నేర్చుకునేవారు. కానీ ప్రస్తుతం ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలో ఇటువంటి పరిస్థితి ఎక్కడ కనిపించడం లేదు. ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులు దాదాపు హోంవర్క్ చేయటం లేదని, స్నానం చేయకుండానే బడికి వెళ్తున్నారని, స్కూల్ వేస్ లేకుండా జిన్స్ టీ షర్ట్ లు వేసుకొని సగం సగం కటింగ్ లు చేయించుకుంటూ చేతులకు లబ్బర్లు, బ్రాండ్లు కట్టుకొని కాలేజీకి వెళ్లే కుర్రోళ్ళ లాగా వస్తున్న తల్లిదండ్రులు గాని, ఉపాధ్యాయులు గాని మందలించడం లేదని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఒకవేళ ఒకరిద్దరూ ఉపాధ్యాయులు విద్యార్థులను మందలిస్తే మా ఇష్టం మీకేంటి, స్టైల్ అంటూ



చెప్తున్నారని ఉపాధ్యాయులు వాపోతున్నారు. విద్యార్థులు పుస్తకాలు పక్కన పెట్టి స్మార్ట్ ఫోన్ కు అలవాటు పని రీల్స్ చేస్తూ ఆన్లైన్లో గేమ్స్ ఆడుతూ వాట్సాప్ లో వీడియో ఫోన్ కాల్ మాట్లాడుతూ వయసుకు మించిన వీడియోలు చూసి మద్యం, సిగరెట్ తదితర వ్యాసానాలకు వయసుతో సంబంధం లేకుండా అలవాటు పడటంతో చదువులు అటుకెక్కుయి అని విద్యార్థుల భవిష్యత్తు రాబోయే రోజుల్లో ఏ విధంగా ఉంటుందోనని కుటుంబ సభ్యులు, ఉపాధ్యాయులు, మేధావులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. విద్యార్థులను దెబ్బలు కొట్టి దారిలోకి తేవాలని ఉపాధ్యాయులు ఆరాటపడుతున్నప్పటికీ, బెత్తంతో దండిస్తే తమ పిల్లలపై విద్యార్థుల తల్లిదండ్రులకు ఉన్న ప్రేమ ఆప్యాయతతో ఉపాధ్యాయులను తల్లిదండ్రులు మందలిస్తున్న పరిస్థితి అక్కడక్కడ మనం చూస్తున్న సందర్భాలు అనేకం ఉన్నాయి. ఇక హాస్టల్ విద్యార్థుల పరిస్థితి మరోలా ఉంది. గురుకులంలో సీట్లు వచ్చిన హాస్టళ్లకు పంపించేందుకు తల్లిదండ్రులు నానా రకాలుగా ఇబ్బందులు పడుతుంటారు. వేసవి సెలవులను తోటి విద్యార్థులతో ఆటలాడుకున్న విద్యార్థులు హాస్టల్ కు వెళ్లడానికి ససేమిరా అంటుండడంతో తల్లిదండ్రులు బ్రతిమిలాడంతో పాటు ఏదో రకంగా ఆశ చూపించి హాస్టల్ కు వెళ్లేలా తిప్పలు పడుతూ కాస్త ఆలస్యమైన హాస్టల్ కి పంపించేందుకు ప్రయత్నాలు చేస్తున్న పరిస్థితి ఏర్పడింది. ఇండిపెండెంట్ రిపోర్టర్ గుండు మధుసూదన్..



## ఫ్రెండ్స్ క్లబ్ ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు....

**ఆలేరు ఏప్రిల్ 11 ప్రభాత సూర్య:** ఆలేరు మున్సిపాలిటీ పరిధిలో స్థానిక ఫ్రెండ్స్ క్లబ్ ఆవరణలో మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఫ్రెండ్స్ క్లబ్ అధ్యక్షులు పూల నాగయ్య అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతదేశ చరిత్రలో గొప్ప సంఘసంస్కర్త అయిన జ్యోతిరావు పూలే తన జీవితం మొత్తం సమాజంలో ఉన్న అసమానతలు పోవాలని ముఖ్యంగా వితంతు, దళిత వెనుకబడిన మహిళల కోసం ప్రత్యేకంగా తన సహచరి అయిన సావిత్రిబాయి పూలేను మొట్టమొదటి భారత దేశ మహిళఉపాధ్యాయురాలుగా తయారుచేసి ఎన్నో సామాజిక పోరాటాలు నిర్వహించారు. అందుకు ఆ మహానేని ఆశయ సాధనలో నేటి సమాజంలో అందరూ భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఉపాధ్యాయుల సంఘం నాయకులు పరిగె రాములు, వాకర్ అసోసియేషన్ సభ్యులు మంగ నరసింహులు, వీఆర్వో యాదయ్య,ఉపాధ్యాయ నాయకులు నరేంద్ర స్వామి, జీ. సైదులు,. సైదులు,జీ పరమేశ్వర్,ఎ శంకర్ రెడ్డి, దూడల వెంకటేష్ గౌడ్. ఫ్రెండ్స్ క్లబ్ సభ్యులు పూల సూర్య కుమార్, చంద్రకుమార్, రాహుల్ తేజ తదితరులు పాల్గొన్నారు.

## రాంగ్ రూట్లో లారీ పార్కింగ్ చేయడంతో ఘోర ప్రమాదం.

### కారు రెండు బైకులు నలుగురికి తీవ్ర గాయాలు





**ప్రభాత సూర్య నర్సాపూర్ ఏప్రిల్ 11:** మెదక్ జిల్లా నర్సాపూర్ మండలం రెడ్డిపల్లి గ్రామ శివారులో శనివారం నాడు రాత్రి ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఈ అనార్థానికి కారణం ఓ లారిని రాంగ్ రూట్లో నిల్పడం వలనే ఈ గోర ప్రమాదం జరిగిందని స్థానికులు తెలిపారు. ఈ ప్రమాదంలో నలుగురు వ్యక్తులకు తీవ్రంగా గాయాలు కాగా ఇద్దరు పరిస్థితి విషమంగా ఉంది క్షతగాత్రులను మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ తరలించారు. నర్సాపూర్ మండలంలోని రెడ్డిపల్లి సమీపంలో మొదటగా కారు రెండు బైకులను ఢీకొనడంతో ఈ ప్రమాదం చోటుచేసుకుంది. బైకులను తప్పించబోయి కారు అదుపుతప్పి రోడ్డు కిందికి వెళ్లిపోయింది జాతీయ రహదారి 765 డి పై మెదక్ నర్సాపూర్ రోడ్ లో ఈ ప్రమాదం చోటుచేసుకుంది. జాతీయ రహదారిపై లారీ రాంగ్రోట్లో పార్క్ చేయడంతో ఈ ప్రమాదం జరగడానికి కారణం అంటూ స్థానికులు తెలిపారు. వెంటనే పోలీసులు అక్కడికి చేరుకొని క్షతగాత్రులను ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ఘటనపై పోలీసులు దర్యాప్తు కొనసాగిస్తున్నామని తెలిపారు. ప్రమాదంలో గాయపడిన వారు అందరూ కౌడిపల్లి మండలానికి చెందిన చుట్టుపక్కల గ్రామాల వారిగా గుర్తించారు.

## ఎక్సైజ్ కమిషనర్ తీరుతో మనస్తాపం

### ఉద్యోగానికి రాజీనామా చేసిన డిప్యూటి

నిజామాబాద్: జిల్లా ఎక్సైజ్ కమిషనర్, డిప్యూటీ కమిషనర్ మధ్య వివాదం తీవ్ర కలకలం రేపుతోంది. ఎక్సైజ్ కమిషనర్ తనను వ్యక్తిగతంగా టార్గెట్ చేసి దూషిస్తున్నారని డిప్యూటీ కమిషనర్ సోమిరెడ్డి ఆరోపించారు. తన 30 ఏళ్ల సేవలను వదులుకుంటూ ఉద్యోగానికి రాజీనామా చేస్తున్నట్లు సామాజిక మాధ్యమం ద్వారా ప్రకటించారు. ఎక్సైజ్ కమిషనర్ మాటలతో మనస్తాపం చెంది, ఆస్పత్రి పాలైనట్లు ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఎక్సైజ్ కమిషనర్ మాటలు, వేధింపులు తట్టుకోలేకే ఉద్యోగానికి రాజీనామా చేస్తున్నట్లు సోమిరెడ్డి తెలిపారు. బదిలీల్లో మానవతా దృక్పథంతో వ్యవహరించాలని కమిషనర్‌కు విజ్ఞప్తి చేసినట్లు చెప్పారు. లోయర్ క్యాడర్ ఉద్యోగుల ముందు కమిషనర్ ఇష్టానుసారం మాట్లాడడం బాధ కలిగించిందని భావోద్వేగానికి గురయ్యారు. ఆత్మాభిమానాన్ని చంపుకొని ఉద్యోగం చెయ్యలేనంటూ ప్రభుత్వానికి డిప్యూటీ కమిషనర్ సోమిరెడ్డి లేఖ సైతం రాశారు.

## హైవేపై నిలిపిన వాహనాలే టార్గెట్

### డీజిల్ దొంగల ముఠాను అరెస్ట్ చేసిన పోలీసులు


### వేయి లీటర్ల డీజిల్ సహా వాహనాలు స్వాధీనం

నల్గొండ,ఏప్రిల్11(ఆర్ఎన్ఎ): రోడ్డుపక్కన నిలిపి ఉంచిన వాహనాల్లో డీజిల్ దొంగతనాలకు పాల్పడుతున్న ముఠాను పోలీసులు అరెస్టు చేశారు. ఆరుగురు అంతరాష్ట్ర దొంగల ముఠాను నల్గొండ పోలీసులు పట్టుకున్నారు. నిందితులలో ఓ మైనర్ కూడా ఉన్నాడు. ఆ ముఠా నుంచి 1000 లీటర్ల డీజిల్ సహా.. రెండు డీసీఎం వాహనాలు, 6 మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. వీరిపై తెలుగు రాష్ట్రాల్లో 20కి పైగా డీజిల్ దొంగతనాల కేసులు ఉన్నట్లు జిల్లా అదనపు ఎస్పీ జి.రమేష్ వెల్లడించారు. హైవేలపై ఆగి ఉన్న వాహనాలే లక్ష్యంగా అర్ధరాత్రి డీజిల్ దొంగతనాలకు పాల్పడుతున్నట్లు గుర్తించారు. నల్లగొండ పోలీసులు అరెస్ట్ చేశారు. జిల్లా అదనపు ఎస్పీ జి. రమేష్ శనివారం మీడియా సమావేశంలో ఈ ముఠాకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. చాలా కాలంగా తెలుగు రాష్ట్రాల్లోని ప్రధాన రహదారుల పక్కన నిలిపి ఉంచిన లారీలు, ఇతర భారీ వాహనాల ట్యాంకుల నుండి డీజిల్ దొంగలిస్తున్నట్లు పోలీసులకు ఫిర్యాదులు అందుతున్నాయి. ఈ క్రమంలో నిఘా పెంచిన పోలీసులు ఆరుగురు సభ్యుల ముఠాను అదుపులోకి తీసుకున్నారు. వీరిలో ఒకరు మైనర్ కావడం గమనార్హం. అదుపులోకి తీసుకున్న నిందితుల వద్ద నుంచి సుమారు రూ. 40 లక్షల విలువైన ఆస్తులను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. 1000 లీటర్ల డీజిల్, రెండు డీసీఎం వాహనాలు, 6 మొబైల్ ఫోన్లు, దొంగతనానికి వాడే ఇతర పనిముట్లు ఉన్నాయి. ఈ ముఠా సభ్యులపై గతంలోనే 20కి పైగా కేసులు నమోదై ఉన్నట్లు అదనపు ఎస్పీ తెలిపారు. ఈ ముఠా అర్ధరాత్రి సమయాల్లో హైవేల వెంట ఆగి ఉన్న వాహనాలను గమనించి, డ్రైవర్లు నిద్రపోతున్న తరుణంలో అత్యంత వేగంగా డీజిల్ ట్యాంకుల సీల్ తొలగించి డీజిల్‌ను తమ వాహనాల్లోకి తరలించేవారు. హైవేలపై వాహనాలు నిలిపే డ్రైవర్లు అప్రమత్తంగా ఉండాలని, అనుమానాస్పద వ్యక్తులు లేదా వాహనాలు కనిపిస్తే వెంటనే డయల్ 100కు సమాచారం ఇవ్వాలని పోలీసులు సూచించారు.

## క్లీన్ పాలిటిక్స్.. పాజిటివ్ ఓటింగ్

(మొదటి పేజీ తరువాయి)

శిక్షణ ఇప్పిస్తోంది. శిక్షణ తీసుకుంటున్న నేతలు, కార్యకర్తలతో కాఫీ తాగుతూ తన అభిప్రాయాలను సీఎం పంచుకున్నారు. రాజకీయాల్లో, పరిపాలనలో గత పరిణామాలు, ప్రస్తుత సంక్షేమం, అభివృద్ధి, భవిష్యత్తు ప్రణాళికలను కార్యకర్తలకు వివరించారు. క్షేత్రస్థాయిలో వివిధ పథకాలు, కార్యక్రమాల అమలుపైనా నేతలు, కార్యకర్తల నుంచి ఫీడ్ బ్యాక్ తీసుకున్నారు. రాష్ట్రంలో జరుగుతున్న పరిణామాలను... ప్రత్యర్థి పార్టీ దుర్మార్గాలను సామాన్య కార్యకర్తలైనా మెరుగ్గా విశ్లేషించేలా అవగాహన పెంచుకోవాలని నేతలకు ముఖ్యమంత్రి దిశానిర్దేశర చేశారు. జగన్ మావిగన్ విమర్శలకు అమరావతి అభివృద్ధే సరైన సమాధానం ఇస్తుంది. పిచ్చిపట్టినట్లు చేసే మావిగన్ ప్రకటనలకు ప్రజలే సమాధానం చెబుతారు. అభివృద్ధి అనేది ఒకచోట ఆగేది కాదు. హైదరాబాద్‌కు ఓఆర్ఆర్, ఎయిర్‌పోర్టు, ఐటీ రంగం ఆదాయాన్ని పెంచాయి. సైబరాబాద్ వల్ల హైదరాబాద్ అభివృద్ధి చెందుతూనే ఉంది. అమరావతి కూడా ఇదే తరహాలో అభివృద్ధి చెందుతుందని సీఎం స్పష్టం చేశారు. పార్టీ కార్యకర్తల ఆర్థిక బలోపేతానికి ఇ3 కార్యక్రమం అమలు చేస్తామని ప్రకటించారు. 'క్లీన్ అండ్ గ్రీన్ చేపట్టాం... క్లీన్ ఎనర్జీని ఎంకరేజ్ చేస్తున్నాం... క్లీన్ పాలిటిక్స్ కూడా చేస్తున్నాం. క్లీన్ పాలిటిక్స్‌కు కేరాఫ్ అడ్రస్‌గా టీడీపీని నిలిపేలా కార్యకర్తలు పని చేయాలి. పాజిటివ్ పాలిటిక్స్ చేయాలని... పాజిటివ్ ఓట్లు పెంచుకోవాలి... గతానికంటే



టీడీపీ ఓట్ బ్యాంక్ పెరగాలి' అని సీఎం చంద్రబాబు సూచించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలతో పాటు.. ప్రభుత్వం పడుతున్న కష్టాన్ని కూడా ప్రజలకు అర్థమయ్యేలా చెప్పాలని నేతలకు తెలియజేశారు. పార్టీ నేతలు, కార్యకర్తల కోసం ఇ3 ప్రోగ్రాం తీసుకొస్తామని చెప్పారు. నీతి, నిజాయితీలతో కార్యకర్తలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు 'ఎథికల్ ఎకనమిక్ ఎంపవర్మెంట్' కార్యక్రమం చేపడతామన్నారు. 'నా కుటుంబం కోసం ఏ విధంగా ఆలోచన చేశానో... టీడీపీ కుటుంబం కోసం అదే విధంగా ఆలోచన చేస్తున్నా' అని సీఎం చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు.

## హోర్ముజ్ దాటిన మరో భారతీయ నౌక

### కాల్‌ఉప విరమణ తరవాత ఇదే తొలి ప్రయాణం

న్యూఢిల్లీ: యూఎస్, ఇరాన్ మధ్య కాల్పుల విరమణ ఒప్పందం కుదిరాక తొలిసారిగా ఒక భారత రిజిస్టర్డ్ నౌక హోర్ముజ్ జలసంధిని సురక్షితంగా దాటింది. ఎల్‌పీజీతో బయలుదేరిన జగ్ విక్రమ్ నౌక శుక్రవారం రాత్రి జలసంధిని దాటినట్టు జాతీయ మీడియాలో కథనాలు వెలువడ్డాయి. దీంతో, మార్చి నుంచి ఇప్పటివరకూ హోర్ముజ్‌ను దాటిన భారత సరకు రవాణా నౌకల సంఖ్య 9కి చేరింది. అంతేకాకుండా, ప్రస్తుతం పర్షియన్ గల్ఫ్ జలాల్లో మరో 15 భారత రిజిస్టర్డ్ నౌకలు ఉన్నాయి. ఇవి కూడా త్వరలో హోర్ముజ్‌ను దాటనున్నట్టు తెలుస్తోంది. శనివారం మధ్యహ్నానికి జగ్ విక్రమ్ నౌక హోర్ముజ్‌కు తూర్పున ఉన్న గల్ఫ్ ఆఫ్ ఒమాన్ జలాల్లో ప్రయాణిస్తోంది. ఈ నౌకలో సుమారు 20 వేల టన్నుల ఎల్‌పీజీ ఉన్నట్టు సమాచారం. మధ్యస్థాయి సరకు రవాణా సామర్థ్యం కలిగిన ఈ నౌక ముంబైలోని గ్రేట్ ఈస్టర్న్ కంపెనీకి చెందినది. మరికొన్ని రోజుల్లో ఈ నౌక భారత్‌కు చేరుకుంటుంది. గల్ఫ్‌లో ఉద్రిక్తతలు మొదలైన నాటి నుంచీ అనేక నౌకలు హోర్ముజ్‌కు పశ్చిమాన ఉన్న పర్షియన్ గల్ఫ్ జలాల్లో నిలిచిపోయాయి. జగ్ విక్రమ్‌తో పోలిస్తే రెండింతల సామర్థ్యం ఉన్న గ్యాస్ క్యారియర్లు కూడా వీటిల్లో ఉన్నాయి. ఇక ప్రస్తుతం పర్షియన్ గల్ఫ్‌లోని భారత నౌకల్లో ఒక ఎల్‌పీజీ ట్యాంకర్, నాలుగు ముడి చమురు ట్యాంకర్లు, ఒక ఎల్ఎన్‌జీ క్యారియర్, ఒక కెమికల్ ఉత్పత్తుల ట్యాంకర్, మూడు కంటెయినర్ ట్యాంకర్లు, రెండు బల్క్ క్యారియర్లు ఉన్నాయి. వీటితో పాటు కొన్ని ట్యాంకర్లకు మరమ్మతులు జరుగుతున్నట్టు సమాచారం.

## టాయ్‌లెట్‌లో పసిపాపను వదిలేసిన మహిళ

### దర్యాప్తు చేస్తున్న పోలీసులు

విజయవాడ,ఏప్రిల్11(ఆర్ఎన్ఎ):విజయవాడలో జరిగిన ఈ అమానుష ఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపుతోంది. తనతో పాటు ఓ పసిబిడ్డను ఓ మహిళ తీసుకుని వచ్చి పబ్లిక్ టాయిలెట్‌లో వదిలి వెళ్లడం అందరినీ కలిచివేస్తోంది. నగరంలోని కృష్ణలంక ప్రాంతంలో అత్యంత దారుణమైన ఘటన వెలుగు చూసింది. ముక్కుపచ్చలారని ఓ పసిబిడ్డను ఆ మహిళ పబ్లిక్ టాయిలెట్‌లో వదిలివేసి వెళ్లింది. బాత్‌రూమ్ లోపల పసిపాపను కింద పడుకోబెట్టి, ఎవరికీ కనిపించకుండా బకెట్‌ను అడ్డుగా పెట్టి ఆమె అక్కడి నుంచి పరారైంది. కాసేపటి తర్వాత టాయిలెట్‌ను శుభ్రం చేయడానికి వెళ్లిన శానిటరీ సిబ్బంది, పాప ఏడుపు విని గమనించగా ఈ విషయం బయటపడింది. సిబ్బంది వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు పాపను మెరుగైన వైద్యం కోసం పాత ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. ప్రస్తుతం పాప క్షేమంగా ఉన్నట్లు సమాచారం. కృష్ణలంక పోలీసులు ఈ ఘటనను తీవ్రంగా పరిగణించి దర్యాప్తు ప్రారంభించారు. సీసీటీవీ ఫుటేజీని పరిశీలించగా, సదరు మహిళను తీసుకువచ్చిన ఆటోను పోలీసులు గుర్తించారు.

## 20న మోతెలో భారీ బహిరంగ సభ

జిల్లా అధ్యక్షుడు విద్యాసాగర్‌రావు, ఎమ్మెల్యే కల్వంకుట్ల సంజయ్, మాజీ మంత్రులు కొప్పుల ఈశ్వర్, జీవన్ రెడ్డి, మాజీ జడ్పీ చైర్‌పర్సన్ దావ వసంత, తుల ఉమ పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యాసాగర్‌రావు మాట్లాడుతూ.. ఈ నెల 20న మోతెలో కేసీఆర్ భారీ బహిరంగ సభ ఉండబోతుందని తెలిపారు. లక్షకు పైగా జనాభాకు అనుగుణంగా సభాస్థలిని ఏర్పాటు చేస్తున్నామని పేర్కొన్నారు. కొప్పుల ఈశ్వర్ మాట్లాడుతూ.. ప్రజాభీష్టం మేరకే జీవన్ రెడ్డి బీఆర్ఎస్‌లో చేరారని తెలిపారు. కాంగ్రెస్ పాలనలో రెండున్నరేళ్లలో తెలంగాణ అస్తవ్యస్తమైందని విమర్శించారు. కేసీఆర్ పాలన రావాలని ప్రజలు కోరుకుంటున్నారని తెలిపారు. జీవన్ రెడ్డి ఏనాడూ అధికారం కోసం పాకులాడలేదని కల్వకుంట్ల సంజయ్ అన్నారు. బీఆర్ఎస్ చేసిన అభివృద్ధిని గుర్తించిన ఆయన బీఆర్ఎస్‌లో చేరారని తెలిపారు. స్థానిక ప్రజలు, కార్యకర్తల అభిప్రాయంతోనే బీఆర్ఎస్‌లోకి జీవన్ రెడ్డి వచ్చారని పేర్కొన్నారు. జీవన్ రెడ్డి మార్గదర్శనం, సూచనలతో ముందుకెళ్తామని స్పష్టం చేశారు.

Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-5-565, Bhagya Lakshmi Towers, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.G
Owned by Makam Gangadhar and Printed at Ratna Graphics, H.No. 2-3-703/7, Thirumala Nagar Colony, Opp: Amberpet Police Line, Hyderabad - 500 013T.G.
H.No. 11-5-565, Bhagya Lakshmi Towers, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.G. Editor & Managing Director: Makam Gangadhar +919393446188, RNI No. TGTEL/2025/A0121.